RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 209 వెల - రూ 5 :00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 02, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

### గుజరాత్‌లో తొలివిడత

## పోలింగ్ ప్రారంభం

- భారీగా తరలి వచ్చి క్యూలో నిల్చున్న ఓటర్లు
- తొలిసారి ఓటేస్తున్న వారికి ప్రధాని మోడీ అభినందనలు
- బిజెపి అభ్యర్థిపై దాడిపట్ల పార్టీ నేతల ఆగ్రహం

గాంధీనగర్,డిసెంబర్1(ప్రజామంటలు): గుజరాత్ అసెంబ్లీకి మొదటి విడత పోలింగ్ కొనసాగుతోంది. ప్రశాంత వాతావరణంలో గురువారం పోలింగ్

మిగతా... 2లో



# జైల్లో పెడతారా.. పెట్టుకోండి

- మోడీకన్నా ముందే ఇడి వచ్చింది
- లీకులతో తమ ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర
- ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమే
- ఎలాంటి కుంభకోణాలతో మాకు సంబంధం లేదు
- ఎన్నికల్లో దెబ్బ తీసేందుకే ఇడి, ఐటిలతో దాడులు
- 8 ఏళ్లలో 9 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చారు
- మోడీ తన పంథాను మార్చుకోవాల్సిందే
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు):ఏం చేస్తారు..జైల్లో పెడతారు..పెడతారా పెట్టుకోండి... భయపడేది లేదు..ఇడి,ఐటి విచారణకు సంసిద్దంగా ఉన్నాం. ప్రధాని మోదీ రావడానికి ముందు ఈడీ వచ్చిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మోదీ, ఈడీలకు భయపేడది లేదని స్పష్టం చేశారు. రాజకీయ ఎత్తుగడలో భాగంగానే తమపై కేసులు పెడుతున్నారని చెప్పారు. బీజేపీ చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తన ఇంటి వద్ద మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. 'దేశంలో బీజేపీ పాలన వచ్చి ఎనిమిదేండ్లు పూర్తయ్యాయి. ఈ 8 సంవత్సరాల్లో 9 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి వచ్చారు. వచ్చే డిసెంబర్‌లో తెలంగాణలో ఎన్నికలు జరుగనున్నాయి. కాబట్టి.. మోదీ వచ్చేముందే రాష్ట్రానికి ఈడీ వచ్చింది. తనపై, మంత్రులు, ఎమ్మెల్యేలపై కేసులు పెట్టారు. మాపై కేసులు రాజకీయ ఎత్తుగడ తప్ప మరోటి కాదు. కెసిఆర్ ప్రభుత్వాన్న అస్థిరపాలు చేయాలన్న కుట్ర దాగి వుందన్నారు. ఏజెన్సీలు వచ్చి ప్రశ్నలు అడిగే సమాధానాలు చెబుతాం. ఎలాంటి విచారణ ఎదుర్కోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం.

మిగతా... 2లో



### 7న జగిత్యాల జిల్లా కేంద్రంకు

# సీఎం కేసిఆర్ రాక

- మెడికల్ కళాశాల భవనానికి భూమిపూజ, తెరాస భవన్, కలెక్టరేట్ సమీకృత భవన సముదాయం ప్రారంభం
- మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు

జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజా మంటలు): ఈనెల 7న జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగిత్యాల పర్యటన దఅష్ట్యా సమీకఅత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాట్లను మంత్రులు తన్నీరు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ లు కల్వకుంట్ల కవిత, ఎల్. రమణ, స్థానిక శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,జిలా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత సురేష్, మున్సిపల్ చైర్పర్సన్ బోగా శ్రావణి ప్రవీణ్ జిల్లా కలెక్టర్ జి రవి, ఎస్పీ సింధు శర్మలతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, సిఎం కేసిఆర్ వల్లే జిల్లా, మెడికల్ కళాశాల వచ్చిందని, ఉదయం

మిగతా... 2లో




# వాగ్దానాలన్నీ నెరవేరుస్తాం

- ఏడాదిలోగా ఉమ్మడి జిల్లా రూపురేఖలు మారుస్తాం
- ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తాం
- 12 సీట్లతో గెలిపించినట్లుగానే పనులు చేసి చూపుతాం
- రూ.1544కోట్లు 12 నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు
- మంత్రులతో కలసి మీడియా సమావేశంలో మంత్రి కెటిఆర్

నల్లగొండ,డిసెంబర్1(ప్రజామంటలు): ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఇచ్చిన వాగ్దాలన్నీ ఏడాదిలో నెరవేరు స్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. మీరు ఎలాగైతే 12 సీట్లు గెలిపించి మమ్మలను గుండెల్లో పెట్టుకున్నారో..అలాగే మేము మీకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామని అన్నారు. రాబోయే ఆరేడు నెలల్లో ఆర్అండ్‌బీ, పీఆర్, మున్సిపల్, గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో రూ.1544కోట్లు 12 నియోజకవర్గాల్లో ఖర్చు చేయబోతున్నట్లు ప్రకటించారు. రాబోయే 10, 12 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు న్నయ్ కాబట్టి ఈలోగా పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నం. సాధ్యమైనంత వేగంగా పనులను పూర్తి చేసి మళ్లీ ప్రజల్లోకి వెళ్తాం' అన్నారు. నల్లగొండ బిడ్డల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 'ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి, సంక్షేమం'పై మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రులతో కలిసి కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఒకే శాసన సభ నియోజకవర్గానికి ఐదుగురు మంత్రులు, పెద్ద ఎత్తున అధికారులు అరుదైన, అసాధారణమైన సందర్భం. మునుగోడు ఎన్నికల ప్రచార సభలో గెలిపిస్తే మునుగోడు, నల్లగొండను గుండెల్లో పెట్టుకుంటానని సీఎం కేసీఆర్ చెప్పారు' అని కేటీఆర్ తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 1952లో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఏకపక్షంగా గులాబీ జెండా ఎగుర వేసి నల్లగొండ జిల్లా గులాబీ జెండాను ఎలాగైతే గుండెల్లో పెట్టుకున్నదో.. నల్లగొండ జిల్లా బిడ్డలు ఎట్లయితే సీఎం కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకున్నరో.. అదేస్థాయిలో తప్పకుండా అండగా ఉంటామని చెప్పేందుకు సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు మంత్రులం నల్లగొండ జిల్లాకు వచ్చాం. మునుగోడు ఉప ఎన్నిక సమయంలో అందరికీ పార్టీ కార్యకర్తలు పని చేయాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాంత సమస్యలు, పరిస్థితులు అధ్యయనం చేసే అవకాశం కలిగింది. మనుగోడు ప్రజలకు చేయదలుచుకున్న విజ్ఞప్తి ఒక్కటే.. గెలిపించింది కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మాత్రమే కాదు.. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే బాధ్యత మా అందరిపై ఉంది. దీన్ని సమష్టి బాధ్యతగా తీసుకుంటామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ లేదు. ఆ నాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటంటే ఇక్కటీ ఏర్పాటు చేయలేదు. కానీ, సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మొత్తం తెలంగాణకే దిక్సూచిగా మూడు జిల్లాలను నిలుపుతూ.. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే మెడికల్ కాలేజీలు ప్రారంభమై బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. వాటికి సంబంధించి పర్మినెంట్ బిల్డింగ్‌లు పూర్తవుతున్నయ్. మొన్న సీఎం కేసీఆర్ దామెరచర్లకు వచ్చి ఒక

మిగతా... 2లో



### తెలంగాణకు పచ్చి వ్యతిరేకి

# వైయస్ రాజశేఖర్ రెడ్డి

- అడుగడుగునా తెలంగాణకు అడ్డుపడిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- షర్మిలా..! నీ క్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే.. తెలంగాణ కాదు
- బిజెపి బిజెపి వదిలిన కార్యకర్త షర్మిల
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్ డిసెంబర్ 01 (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు, తెలంగాణ ప్రాంతానికి పచ్చి వ్యతిరేకి వైయస్ రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వైయస్సార్ ఎన్నడూ గౌరవించ లేదని, అడుగడుగునా తెలంగాణకు అడ్డుపడిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేశవపట్నం

మిగతా... 2లో

### గుజరాతీ అంటే కాంగ్రెస్‌కు

# భయమెందుకు?

- ప్రచారంలో ప్రధాని మోడీ విసుర్లు



గాంధీనగర్,డిసెంబర్1(ప్రజామంటలు): గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కలోల్ నగరంలో గురువారం చేపట్టిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీని ఎవరు ఎక్కువగా దూషిస్తారు, పదునైన వ్యాఖ్యలు చేస్తారు, అవమానిస్తారనే వాటిపై కాంగ్రెస్‌లో పోటీ నెలకొందని అన్నారు. రామభక్తులతో నిండిన ఈ నేలపై రావణునిగా పిలవడం సరికాదని అన్నారు. గుజరాత్

మిగతా... 2లో

# పాత కేసులన్నీ తిరగదోడుతాం

- కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- రాష్ట్రాన్ని దోచుకుంటూ అప్పుల పాల్జేశారు
- ప్రజాసంగ్రామ యాత్రలో బండి సంజయ్



నిర్మల్,డిసెంబర్1(ప్రజామంటలు): కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. లిక్కర్, డ్రగ్స్, పత్తాల దందా చేసేటోళ్ల అంతు చూస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.
బెంగూళురు డ్రగ్స్ స్కాం కేసును మూయించింది కేసీఆరేనన్న బండి సంజయ్... ఆ కేసును మళ్లీ తిరగదోడాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. కేసీఆర్ పై ఉన్న పాత కేసులన్నీ తిరగదోడాల్సిందేనని పట్టుబట్టారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేస్తున్నారని ఆరోపించారు. ట్విట్టర్ టిల్లు.... మిషన్ భగీరథ నీళ్లేవి? అని నిలదీశారు.డబుల్ బెడ్రూం,

మిగతా... 2లో

## ప్రజానాడి




### నాకేమైనా జరిగితే...

# కెసిఆర్‌దే బాధ్యత

- కెసిఆర్ డైరెక్షన్‌లోనే దాడి జరిగింది
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్ షర్మిల

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు): సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లో తనపై దాడి జరిగిందని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌ను వైఎస్ షర్మిల కలుసుకుని వినతి పత్రం సమర్పించారు.

మిగతా... 2లో



## ప్రజా రవాణా

# మరింత మెరుగు

- రెండోదశ మెట్రోతో ఎయిర్‌పోర్టుకు మరింత చేరువ
- 9న శంకుస్థాపన చేయనున్న సిఎం కెసిఆర్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు): గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహా నగరంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకృషి చేస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రెండో దశ మెట్రో రైలుప్రాజెక్టు పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గురువారం మంత్రులుతలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డిలు మెట్రో ఎండి రెడ్డితో కలిసి మైండ్ స్పేస్ జంక్షన్, రాజేంద్రనగర్ లోని తెలంగాణపోలీసు గ్రౌండ్స్ ప్రాంతాలలో పర్యటించారు. శంకుస్థాపన చేయనున్న మైండ్ స్పేస్ జంక్షన్‌లో శిలాఫలకం పైలాన్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం, ట్రాఫిక్ మళ్లింపు

మిగతా... 2లో



### 7న జగిత్యాల జిల్లా కేంద్రంకు

# సీఎం కేసీఆర్ రాక

(మొదటి పేజీ తరువాయి)



జిల్లాకు ఘనంగా మంజూరైన మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని చెప్పారు అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రజా నిధులు అధికారులతో జిల్లా అభి వఅద్ధిపై సమీక్ష సమావేశం నిర్వ హిస్తారని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 02.00 గంటలకు మోతే లో జరగనున్న బహిరంగ సభ లో పాల్గని, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని మంత్రి తెలిపారు.తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం సహకారం కావడం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వ కుంట్ల చంద్రశేఖర రావు బాధ్యతలను చేపట్టడం వల్లే జగిత్యాల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం జగిత్యాల జిల్లాను సాకారం చేసుకున్నామని, అలాగే జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ స్వ రాష్ట్రం ఏర్పడకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకపోతే ఇవన్నీ సాధ్యమయ్యేవా అని అన్నారు.

కలిసి పరిశీలించారు. అనంతరం మోతెలో బహిరంగ సభ స్థలాన్ని సంద ర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. సభ సజావుగా జరిగేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతఅత్వంలో జరుగుతున్నాయని, బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుంచే కాక కరీంనగర్ జిల్లాలోని కొంత భాగం, ఆర్మూర్, బాల్కొండ నియోజవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గనున్నట్లు తెలిపారు.

### ఫామ్‌హౌజ్ కేసులో

# నిందితులకు ఊరట

**ముగ్గురు నిందితులకు షరతులతో కూడిన బెయిల్**

**మూడు లక్షల పూచీకత్తు..ఇద్దరు వ్యక్తుల ష్యూరిటీ ఇవ్వాలని ఆదేశం**



**హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు):** ఫాం హౌస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు నిందితులకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రామచంద్ర భారతి, సోమయాజీ, నందకుమార్‌లకు షరతులతో కూడిన బెయిల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు నిందితులు రూ.3లక్షల చొప్పున పూచీకత్తుతో పాటు రెండు ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. నిందితులు ప్రతి సోమవారం సిట్ ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. నిందితులంతా పాస్ పోర్టులను సిట్ అధికారులకు అప్పగించ డంతో పాటు సాక్ష్యులను ప్రభావితం చేసేలా వ్యవహరించవద్దని షరతు విధించింది. ఎమ్మెల్యే లను ప్రలోభాలకు గురి చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న రామచంద్ర భారతి, సోమ యాజీ, నంద కుమార్ 33 రోజులుగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఈ క్రమంలోనే బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశ ముందని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు సుప్రీంకోర్టు ఉత్త ర్వులను నిందితుల తరపు న్యాయవాది హైకోర్టు ముందుంచారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితులకు హైకోర్టు షరతులు విధిస్తూ బెయిల్ మంజూరు చేసింది. గురువారం నిందితుల బెయిల్ పిటి షన్‌పై హైకోర్టు విచారించింది. ఈ క్రమంలో ముగ్గురు నిందితులు నందు, సింహయాజీ, రామచంద్ర భారతీలకు న్యాయస్థానం షరతు లతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

### తెలంగాణకు పచ్చి వ్యతిరేకి

# వైయస్ రాజశేఖర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మండల టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణకు అడ్డుపడిన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనే షర్మిల, ఆమె పెట్టిన వైయస్సార్ తెలంగాణ పార్టీ టైటిల్ కు, తెలంగాణకు పొందిక లేనేలేదని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

షర్మిలా..! మీ క్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే అని, తెలంగాణ ఏ మాత్రం కాదని, బిజెపి వదిలిన కార్యకర్త షర్మిల అని, పచ్చని తెలంగాణ రాష్ట్రంలో చిచ్చు పెట్టేందుకే షర్మిల రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్నారని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తో షర్మిల ఇటీవల భేటీ అయ్యారని, ఆ తర్వాత షర్మిల తెలంగాణపై దాడికి దిగారని వినోద్ కుమార్ అన్నారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్స్ కు వ్యతిరేకి అయిన బిజెపిని నిలదీయాలని, కానీ బిజెపి కనుసన్నల్లో షర్మిల పని చేస్తున్నారని, తెలంగాణ సమాజాన్ని, ప్రజలను మభ్యపెట్టి దెబ్బతీసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకునేందుకు దేశంలోని 36 పార్టీల మద్దతు కూడగట్టుకుని అన్ని వర్గాలను సమీకరించి మహెూజ్వల పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని వినోద్ కుమార్ వివరించారు. ప్రజా పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ తెలంగాణలో ప్రజా తీర్పుతో అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని అభివఅద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని, రైతులకు ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, చేస్తూ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందని, అలాంటి పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు ఒకవైపు బిజెపి, మరోవైపు షర్మిల యత్నిస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదని వినోద్ కుమార్ అన్నారు.

# జైల్లో పెడతారా.. పెట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఈడీ, సీబీఐ, అన్నింటినీ ఎదుర్కొంటాం. మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా.. ఇకనైనా మీ పంథాను మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. కేసులు పెట్టుకోండి, అరెస్టులు చేసుకోండి.. భయపడేది లేదు' అని కవిత అన్నారు. మీడియాకు లీకులిచ్చి తమ ఇమేజ్‌ను దెబ్బతీయలేరని చెప్పారు. ఈడీతో గెలవాలను కుంటే తెలంగాణలో కుదరదన్నారు. అత్యంత చైతన్యం కలిగిన ప్రజలున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ప్రజలు తమ వెంట ఉన్నంతకాలం తమకు ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం స్కామ్ రిమాండ్ రిపోర్టులో కల్వకుంట్ల కవిత పేరును ఇడి అధికారులు చేర్చిన నేపథ్యంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఎలాంటి విచారణ ఎదుర్కోవడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఏజెన్సీలు వచ్చి ప్రశ్నలు అడిగితే సమాధానాలు చెబుతామన్నారు. మోడీకి విజ్ఞప్తి చేస్తున్నాను.. మీ పంథాను మార్చు కోవాలని సూచించారు. కేసులు పెట్టుకోండని, అరెస్ట్ చేసుకోండని, జైల్లో పెట్టుకోండని, భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. వచ్చే డిసెంబర్‌లో తెలంగాణలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బిజెపి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన మీద మంత్రులు, ఎంఎల్ఎల మీద మోడీ ప్రభుత్వం కేసులు పెట్టిందని దుయ్యబట్టారు. బిజెపిది హీనమైన సంస్కృతి అని ధ్వజమెత్తారు. అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును



చేర్చినట్లుగా ఇడి పేర్కొన్న విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కాం రిమాండ్ రిపోర్టులో సౌత్ గ్రూప్‌ను శరత్‌రెడ్డి, కవిత, వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నియంత్రించేవారని ఇడి వెల్లడించిన విషయం విదితమే.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తున్నాయి. తాజాగా ఢిల్లీ మద్యం స్కామ్ రిమాండ్ రిపోర్టులో కల్వకుంట్ల కవిత పేరును ఇడి అధికారులు చేర్చారు. అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును చేర్చినట్లుగా ఇడి పేర్కొంది. మంగళవారం రాత్రి అమిత్ ఆరోరాను ఇడి అధికారులు అరెస్ట్ చేశారు.

అలాగే సౌత్ గ్రూప్ సంస్థ వంద కోట్ల రూపాయల ముడుపులను ఆప్‌కు చెల్లించినట్లు తేల్చారు. సౌత్ గ్రూప్‌ను శరత్‌రెడ్డి, కవిత, వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నియంత్రించేవారని ఇడి వెల్లడించింది. ఈ గ్రూపు ద్వారా రూ.వంద కోట్లను విజయ్‌నాయర్‌కు చేర్చినట్లు ఇడి తమ విచారణలో బట్టబయలు చేసింది.

ఇడి చేసిన దర్యాప్తులో అమిత్ ఆరోరా వాగ్మూలంలో ఈ విషయాలను స్పష్టంగా ధృవీకరించినట్లు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. 36 మంది రూ.1.38 కోట్లు విలువ చేసే 170 మొబైల్ ఫోన్లను ధ్వంసం చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. వీటిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదుగురి 33 ఫోన్లను మాయం చేశారన్నారు. ధ్వంసం చేసిన సెల్‌ఫోన్లలో రెండు కవిత నెంబర్లు, పది మొబైల్ ఫోన్‌లు వాడినట్లు ప్రకటించారు. ఆమెవాడిన ఈ ఫోన్లు కనిపించకుండా పూర్తిగా ధ్వంసం చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. కుంభకోణం తో ప్రమేయం ఉన్న భాగస్వాములు, అనుమానితుల ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను ధ్వంసం చేశారని ఇడి అధికారులు గుర్తించారు. సాక్షాధారాలు, ముడుపుల వివరాలున్న డిజిటల్ డేటాను కూడా పూర్తిగా కనిపించకుండా చేశారని ఇడి దర్యాప్తులో తేలింది. వీరి వద్ద నుంచి కేవలం 17 ఫోన్లను మాత్రమే రికవరీ చేసినట్లు కోర్టుకు వివరించారు. ఈ స్కామ్‌లో ఎందరో మద్యం వ్యాపారులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు ఉన్నారని తమ విచారణలో ఇడి అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుల్లో ఢిల్లీ ఎక్సైజ్ శాఖ మంత్రి ఒకరు ఉన్నారని ఇడి ప్రకటించింది.

### గుజరాతీ అంటే కాంగ్రెస్‌కు

# భయమెందుకు?

(మొదటి పేజీ తరువాయి)

తనకు ఇచ్చిన బలం కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురిచేసిందని, అందుకే మా స్థాయి చూపిస్తామని సవాలు విసిరారని అన్నారు. అందుకే ఖర్గేను ఇక్కడికి పంపారని అన్నారు. తాను ఖర్గేను గౌరవిస్తానని, కానీ ఆయన అధిష్టానం ఆదేశాలను పాటించాల్సి వుందని అన్నారు. గుజరాత్ రామభక్తుల రాష్ట్రమని తెలియక.. మోడీకి వంద తలలున్నాయా అని ప్రశ్నించారని అన్నారు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ.. ప్రధానిగా మోడీ తన బాధ్యతలను మరిచిపోయారని, ఎన్నికల ప్రచారమే ప్రధాన విధిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఏ ఎన్నికలైనా మోడీని చూసి ఓటేయాలని అడుగుతున్నారని, ఆయనకేమైనా వంద తలలున్నాయా అని ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# పాత కేసులన్నీ తిరగదోడుతాం

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగ భృతి, రుణమాఫీ, దళిత బంధు హామీలేమైనయ్ అని బండి సంజయ్ ప్రశ్నించారు. రోడ్లు, నీళ్లు, కనీస సౌకర్యాల్లేక రాష్ట్రం అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. హామీలు నెరవేర్చని టీఆర్ఎస్ ను గ్రామగ్రామాన నిలదీయండని చెప్పారు. గ్రామాల అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివేనని తెలిపారు. ఒక్క ఓలా గ్రామానికే రూ.3.89 కోట్లకు పైగా కేంద్రం నిధులిచ్చిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రామాలకు వస్తున్న నిధులన్నీ కేంద్రం నుంచి వస్తున్నవే అని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పేదలకు ఇండ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సీసీ రోడ్లు కేంద్రమే వేయిస్తుందని చెప్పారు. కానీ కేసీఆర్ మాత్రం తాను అభివృద్ధి చేస్తున్నట్లుగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా నిర్మల్ జిల్లా ఓలా గ్రామంలో బండి సంజయ్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ పేదలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగులు బ్జడెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. కేసీఆర్ రూ. 5 లక్షల కోట్ల అప్పు చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తిపై రూ. లక్ష అప్పు ఉందన్నారు. ప్రధాని మోడీని తిట్టడం, శాపనార్థాలు పెట్టడం తప్ప కేసీఆర్ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. తాగునీరు, ఇండ్లు, రోడ్లు ఏ హామీని కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కేసీఆర్ దగ్గర పైసలు లేవు కానీ... స్థలాలు, విదేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు కేసీఆర్‌కు పైసలు ఉన్నాయని ఆరోపించారు. ఢిల్లీలో లిక్కర్ స్కాంలో కేసీఆర్ బిడ్డ కవిత పైసలు పెట్టిందని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ఆమెపై ఈడీ కేసు పెట్టిందని చెప్పారు. కేసీఆర్ కుటుంబం దొంగ దందాలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఏమీ చేయని కేసీఆర్ దేశాన్ని ఉద్దరిస్తడట అని ఎద్దేవా చేశారు.

# వాగ్దానాలన్నీ నెరవేరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మాట చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గం దామెరచర్లలో కడుతున్న మెగా పవర్ ప్లాంట్ కేవలం తెలంగాణకు కాదు.. భవిష్యత్‌లో మరొక 50, 100 సంవత్సరాల పాటు అన్ని తరాలకు వ్యవసాయం ఎంత పెరిగినా, పరిశ్రామికీకరణ, పట్టణీకరణ ఎంత పెరిగినా.. పెరుగుతున్న అవసరాలకు తగ్గ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. 4వేలమెగావాట్ల థర్మల్ విద్యుత్, భవిష్యత్‌లో అవసరమైతే సోలార్ పవర్ తయారు చేసే అవకాశం ఉంది. రాష్ట్రానికే విద్యుత్ వెలుగులు అందించే జిల్లాగా నల్లగొండ మారనున్నదని సీఎం కేసీఆర్ చెప్పారు. గతంలో ధాన్యభాండా గారంగా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా కోస్తా జిల్లాలకు పేరుండేది. కానీ ఇప్పుడు వరిధాన్యం ఎక్కువ పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ రెండోస్థానానికి ఎగబాకింది. దాంట్లో అత్యధికంగా వరిపండిస్తున్న జిల్లా నల్లగొండ అని ఈ జిల్లా బిడ్డలు గర్వంగా చెప్పవచ్చు. సీఎం మద్దతు ప్రోత్సాహం వల్ల నల్లగొండ జిల్లా రైతులు అంతటి స్థాయిలో సాగు చేస్తున్నారు' అన్నారు. తెలుగు రాష్ట్రాలు అబ్బురపడి చేస్తున్నాయి. ఒకనాడు ఒక పుణ్యక్షేత్రానికి రోజుకు 80వేలు, లక్ష మంది భక్తులు వస్తున్నారంటే ఆ ఖ్యాతి, కీర్తి, ప్రతిష్ట తిరుమల బాలాజీకి ఉండేది. కానీ, మా యాదాద్రికి రోజుకు రూ.కోటి ఆదాయం వస్తుంది, 80వేలపైచీలుకు భక్తులు వస్తున్నరని తెలంగాణ బిడ్డలంతా గర్వంగా చెప్పొచ్చు. దాన్ని ఆ స్థాయిలో ఘనత తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. దండుమల్కాపురంలో తెలంగాణలోనే అతిపెద్ద పారిశ్రామిక సమూహం. 542 ఎకరాల్లో 579 యూనిట్లకు స్థలం ఇచ్చి.. వేలాది మంది పిల్లలకు ఉపాధి కల్పించే బృహత్తర ఎని కార్యక్రమం




ప్రారంభించింది తెలంగాణ ప్రభుత్వం నాయకత్వంలోనే. దాన్ని త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ప్రత్యేకంగా గౌరవ మంత్రులు, పార్టీ నేతలు, సీఎం కేసీఆర్ తరపున నల్లగొండ జిల్లాకు ఇవ్వాలనుకుంటున్న విశ్వాసం, హామీ ఏంటంటే.. మీరు ఏ తీరుగనైతే పన్నెండింటికి 12 స్థానాల్లో గెలిపించారో.. అదే పద్ధతుల్లో గుండెల్లో పెట్టుకునే బాధ్యత మాది. మాటలతోనే సరిపెట్టకుండా ఎన్నికల ఫలితం వచ్చిన నెలలోపే మళ్లీ అందరం ఇక్కడ ఉన్నాం. సమీక్ష చేయడం, కార్యాచరణ చేయడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టాలి అనే విషయంపై రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది' అన్నారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రాబోయే ఆరేడు నెలల్లో రూ.402 కోట్లు ఖర్చు చేయబోతున్నాం. అన్ని నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, వసతులు మెరుగుపడాలని సీఎం కేసీఆర్ అన్నారు. మంత్రి దయాకర్‌రావు నేతృత్వంలో సమీక్ష నిర్వహించిన తర్వాత రాబోయే ఆరేడు నెల్లల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.700కోట్లు పంచాయతీ రాజ్‌శాఖ తరపున ఖర్చు చేయబోతున్నాం. మున్సిపల్ శాఖ తరపున 19 మున్సిపాలిటీల పరిధిలో రూ.334కోట్లు ఖర్చు చేయడంతో పాటు అదనంగా గ్రాంట్స్ ఇవ్వబోతున్నాం. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి ఆధ్వర్యంలో వారందరి బాగు కోసం రూ.100కోట్ల తండాల్లో రోడ్ల బాగు కోసం ఖర్చు చేయనున్నాం. జిల్లా ముద్దుబిడ్డ, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాబోయే ఆరేడు నెలల్లో ఆర్అండ్‌బీ, పీఆర్, మున్సిపల్, గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో రూ.1544కోట్లు 12 నియోజకవర్గాల్లో ఖర్చు చేయబోతున్నం. నల్లగొండ బిడ్డల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నానని విజ్ఞప్తి చేస్తున్నం' అని పేర్కొన్నారు.

### ప్రజా రవాణా

# మరింత మెరుగు

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా బహిరంగ సభ నిర్వహించే పోలీసు గ్రౌండ్స్‌లో సభావేదిక ఏర్పాటు, సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 6,250 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ పనులకు ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మైండ్ స్పేస్ జంక్షన్ లో శంకుస్థాపన శిసిన అనంతరం పోలీసు గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. ఇది ఎంతో గొప్ప ప్రాజెక్టు అని అయన అన్నారు. రెండో దశ మెట్రో రైలు ప్రాజెక్టు లో భాగంగా ప్రస్తుతం ఉన్న రాయదుర్గం మెట్రో స్టేషన్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు 31 కిలోమీటర్ల మేర నిర్మించ నున్నట్లు తెలిపారు. ఈ రైలు లైన్ నిర్మాణంలో బయోడైవర్సిటీ జంక్షన్, నానక్ రాంగూడ, నార్సింగి, పోలీస్ అకాడమీ, రాజేంద్రనగర్, శంషాబాద్, ఎయిర్ పోర్ట్ కార్గో స్టేషన్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో అనేకమందికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విమాన ప్రయాణీకులకు మరింత సౌకర్యవంతంగా మారుగుతుందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుండి కారిడార్ లోని రాయదుర్గం మైండ్ స్పేస్,హై టెక్ సిటీ కి కేవలం 20 నిమిషాలలో చేరుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలనే ఆలోచన, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరంలో వందల కోట్ల రూపాయల ఖర్చుతో నూతనంగా అండర్ పాస్ లు, ఓలవర్ లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. మొదటి దశలో 2017 నవంబర్ 29 న నగరంలో మెట్రో రైలు సేవలను నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. మూడు కారిడార్ లలో కలిపి 63 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అత్యధిక సంఖ్యలో ప్రజలు మెట్రో రైలులోప్రయాణం చేసి ఎంతో ఆదరించారని తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభం నుండి ఇప్పటి వరకు సుమారు 30 కోట్ల మంది వరకు మెట్రో రైలులో ప్రయాణం చేశారని అన్నారు. మంత్రుల వెంట రెండోదశతో కలుపుకొని మొత్తం 94 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. మంత్రుల వెంట చేవెళ్ళ ఓఖ రంజిత్ రెడ్డి, ఓంజఆ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, అరికె పూడి గాంధీ, కాలే యాదయ్య, కలెక్టర్ అమయ్ కుమార్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు ఉన్నారు.

### నాకేమైనా జరిగితే...

# కెసిఆర్‌దే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో తాజాగా జరిగిన పరిణామాలపై గవర్నర్‌కు షర్మిల ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వేల్లో మా పార్టీకి చాలా ఆదరణ ఉందని తేలింది. అందుకే టీఆర్ఎస్ భయపడుతోంది. కావాలనే శాంతిభద్రతల సమస్యను సృష్టించారు. అందుకే మా పార్టీ కార్యకర్తలను, మా మనుషుల్ని పోలీస్ స్టేషన్లో ఇష్టానుసారం కొట్టారు. అరెస్ట్ చేస్తే తప్ప పాదయాత్ర ఆగదని వాళ్లకు అర్థమైంది. అందుకే నన్ను రిమాండ్‌కు పంపాలని చూశారు. పాదయాత్రను ఆపేందుకు కుట్ర చేశారు. పాదయాత్రను ఆపే ఉద్దేశం లేకపోతే రిమాండ్ ఎందుకు అడిగారు.. ట్రాఫిక్ ఉల్లంఘన కేసులో రిమాండ్‌కు పంపుతారా..? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. కేసీఆర్ ఓ డిక్టేటర్, ఓ దొర మాదిరిగా పాలిస్తున్నారు. నర్సంపేటలో నాపై జరిగిన దాడిని గవర్నర్‌కు వివరించానని అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో ప్రజాప్రస్థానం పాదయాత్ర సందర్భంగా చోటుచేసుకున్న దాడి, వాహనాలకు నిప్పు పెట్టడంపై ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. ప్రగతి భవన్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తుంటే చోటుచేసుకున్న పరిణామాలను వివరించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆమె గవర్నర్ వద్ద ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. వీటిపై ఓ నివేదికను కూడా అందజేయనున్నట్టుగా వైఎస్సార్‌టీపీ వర్గాలు తెలిపాయి. అనంతరం రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడారు. దాడి జరిగిన సమయంలో ఏం జరిగిందో ఫోటోల ద్వార వివరించాను. కేసీఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకుందని వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ప్రగతి భవన్‌లో కేంద్ర సంస్థలు రైడ్స్ జరిపితే వేల కోట్లు దొరుకుతాయన్నారు. దేశంలోనే కేసీఆర్‌ది రిచెస్ట్ పొలిటికల్ ఫ్యామిలీ అన్నారు. తనకు, తనవాళ్లకు ఏం జరిగినా కేసీఆర్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు. ఏమిలేని వాళ్లకు వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నర్సంపేట ఘటనపై గవర్నర్ తమిళసైకు షర్మిల ఫిర్యాదు చేశారు.అవినీతిని ప్రశ్నిస్తే రెచ్చగొట్టడం అవుతుందా అని షర్మిల ప్రశ్నించారు. పాదయాత్రలో కేసీఆర్ హామీలపై ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ నాయకులు తాలిబన్ ల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ట్రాఫిక్ వయోలేషన్ కేసులో రిమాండ్ అడగడం ఏంటని నిలదీశారు. డబ్బు సంపాదించేందుకే అధికారాన్ని వాడుతున్నారన్నారు.

# గుజరాత్‌లో తొలివిడత పోలింగ్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమయ్యింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు భారీగా తరలి వచ్చారు. వృద్ధులు కూడా ఓటు వేసేందుకు ఉత్సాహంగా తరలి



రావడంతో క్యూలు కట్టారు. యువత కూడా ఓటు హక్కును వినియోగించేందుకు వచ్చారు. కొన్ని పోలింగ్ సెంటర్లలలో ఇప్పటికే ఓటర్లు భారీగా తరలి వచ్చి క్యూలో నిలచున్నారు. కాగా, మొదటిసారి ఓటు వేస్తున్న వారికి ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో మొత్తం 89 స్థానాలకు పోలింగ్ జరుగు తోంది. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. మొత్తం 2 కోట్ల 39 లక్షల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 14వేల 382 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 5న రెండో విడత పోలింగ్ జరగనుంది.రో వైపు గుజరాత్ మొదటి విడత పోలింగ్ లో పలువురు నేతలు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభాయ్ పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి నవ్సారి పోలింగ్ సెంటర్ లో ఓటు వేశారు. అలాగే క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, బీజేపీ అభ్యర్థి రివాబా జడేజా తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. రాజ్ కోట్ లోని పోలింగ్ సెంటర్ లో ఆమె ఓటు వేశారు. జామ్ నగర్ నియోజకవర్గంలో రివాబా జడేజా పోటీ చేస్తున్నారు. ఇదిలావుంటే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్‌కు బీజేపీ అభ్యర్థిపై దాడి జరిగింది. నవ్‌సారి జిల్లా (వాన్‌స్దా నియోజకవర్గం) లోని వాన్‌స్దా స్థానం నుంచి పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థి పియూష్ పటేల్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో బీజేపీ అభ్యర్థి పీయూష్ పటేల్ తలకు తీవ్రంగా గాయం అయ్యింది. గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఈ దాడిలో పీయూష్‌తో పాటు వచ్చిన 4 నుంచి 5 మంది బీజేపీ కార్యకర్తలు కూడా గాయపడ్డారు. దీంతో పాటు కాన్వాయ్‌లో నడుస్తున్న 3 నుంచి 4 వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. పీయూష్ పటేల్ ఎన్నికల ప్రచారంలో వన్స్దా సీటులోని ఝరి గ్రామంలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అనంత్ పటేల్ మద్దతుదారులు ఈ దాడికి పాల్పడ్డారని బీజేపీ ఆరోపించింది. వాన్‌స్దా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పీయూష్ పటేల్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటు వేయకముందే కాంగ్రెస్ పూర్తి ప్రణాళికతో ఈ దాడి చేసిందని బీజేపీ చెబుతోంది. దాడి అనంతరం బీజేపీ కార్యకర్తలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వాస్తవానికి, వాన్‌స్దా తాలూకాలోని జారి గ్రామంలో, పియూష్ మరియు కొంతమంది బిజెపి కార్యకర్తలు ప్రయాణిస్తున్న వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ వ్యవహారం ఇప్పుడు వాన్‌స్దా పోలీస్ స్టేషన్‌కు చేరింది. గుజరాత్ ఎన్నికలు ఢిల్లీ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి.

### సాయిబాబా ఆలయంలో
## కే.వి. నరేందర్ ప్రత్యేక పూజలు

తెలంగాణ రాష్ట్ర ప్రముఖ సినీ, కథా రచయిత కే.వి. నరేందర్ గురువారం రోజున జగిత్యాల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారికి



ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు వేణు మాధవా చార్య, సంజయ్ పండితులు కే. వి. నరేందర్ కు శాలువాతో ఘనంగా సత్కరించి వేద ఆశర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కే. వి. నరేందర్ మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో బాబా పై కథనాలను వ్రాసి భక్తులకు చేరవేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, ఎలుగందుల సత్యనారాయణ, మార కైలాసం, అయిల్నేని రాంకిషన్ రావు, గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, పంజాల తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.





జగిత్యాల జిల్లాకు విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత లకు మొక్క అందజేసి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత.



జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మొక్కను అందజేసి స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్.



మల్లాపూర్ మండలం కొత్త ధాంరాజ్ పల్లిలో రెడ్డి సంఘ బాధ్యులుగా బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి లింగా రెడ్డి, బద్దం చందు రెడ్డి, సురకంటి కమలాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న 95 మంది రెడ్డి సంఘ సభ్యులు

### యాదవ హక్కుల పోరాట సమితి
## మండల అధ్యక్షునిగా బత్తుల రమేష్ యాదవ్

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన బత్తుల రమేష్ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యాదవ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తారని అన్నారు. తమపై నమ్మకంతో మండల అధ్యక్షుడు పదవి సహకరించిన పోరాట సమితి జిల్లా



అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్, పోరాట సమితి యూత్ జిల్లా అధ్యక్షుడు దండిగా మహేష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ సోమరాజు యాదవ్, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సంకెపెల్లి నాగేంద్ర శర్మకు
## షష్టిపూర్తి సందర్భంగా శుభాకాంక్షలు

నాగేంద్ర శర్మ నాలుగు దశాబ్దాలుగా పరిచయం. స్నేహశీలి,సహృదయుడు, 1981లో నేను వేములవాడలో ఉద్యోగ రీత్యా బదిలీ అయినప్పుడు నాగేంద్ర శర్మతో తొలి పరిచయం. రాజరాజేశ్వర దేవాలయం సమీపంలోని ప్రగతి బుక్ స్టాల్ లో పరిచయమయ్యారు. అపుడు ఆంధ్రప్రభ దిన పత్రికకు విలేఖరిగా పనిచేస్తుండేవారు. ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు విద్యా వికాసం కోసం కృషి చేస్తూనే తనకిష్టమైన జర్నలిజం వృత్తిని ప్రవృత్తిగా దకొనసాగిస్తూ వచ్చారు. సాహిత్య సాంస్కృతిక రంగ వార్తలు విశేషాలు వివరంగా రాసి చక్కని ప్రాచుర్యం కలిగించారు. కరీంనగర్‌లో వారాల ఆనంద్ , దాస్యం సేనాధిపతి , సిరిసిల్లలో ఈనాడు తవుటు నాగభూషణం, వేములవాడ కరీంనగర్ లో నాగేంద్రశర్మ, పి.యస్. రవీంద్ర సాహిత్య సాంస్కృతిక రంగాలకు విశేష ప్రచారం కలిగించారు. తద్వారా ఎందరినో ప్రోత్సహించారు.

కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడలో వీరి కృషి ప్రోత్సాహం వల్ల ఎందరో రచయితలు కళాకారులు ఎదిగారు. నాగేంద్ర శర్మ దీనికి తోడు అనేక చారిత్రక వ్యాసాలు రాసి సందర్భానుసారంగా రాసి అందించారు. చరిత్ర రచన లో పుస్తకాలు వెలువరించారు. పలు వైవిధ్య ప్రక్రియలు చేపట్టి కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్రలో తనదైన స్థానం సంపాదించుతున్నారు. కథా సాహిత్య పరంగా రెండు సంపుటాలు ప్రచురించారు. చక్కని వాస్తవిక కథలు రాశారు. వీరి "బతుకు తెరువు" కథను కరీంనగర్ జిల్లా కథలు నాలుగవ సంపుటికి ఎన్నిక చేసి ప్రచురించాను. ఇటీవల వేములవాడ క్షేత్ర చరిత్ర అనువంశిక పూజారుల విశేషాలు రెండు పెద్ద సంపుటాలు ప్రచురించారు. నేను తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గా పర్యటన చేస్తున్నపుడు అనేక సందర్భాల్లో కరీంనగర్ లో వేముల వాడలో కలుసుకున్నాము. సాహిత్య సభలు సమావేశాలు, కథానిక రచనా నైపుణ్యంపై చర్చలు, పుస్తకావిష్కరణ సభలు, సమావేశాల్లో సిరిసిల్ల కోరుట్ల జగిత్యాలలో కలుసుకున్నాము. సబ్బని లక్ష్మి నారాయణ నాగేంద్ర శర్మగారలు నేను బీసీ కమిషన్ అయిన సందర్భంగా ఆత్మీయంగా సన్మానించారు. పలువురు సాహితీవేత్తలు, అభిమానులు ఆ సన్మాన సభకు హాజరై అభినందించారు. ఎపుడు కలిసినా మేం సాహిత్య విశేషాలు ముచ్చటించకునేవారం. హైదరాబాద్ రవీంద్రభారతిలో 2019 ఆగస్టు మూడోవారంలో అయిదు రోజుల పాటు జరిగిన నా 70 వ జన్మదిన వారోత్సవాల్లో నాగేంద్ర శర్మగారిని సత్కరించి విశాల సాహితి పురస్కారం అందించడం జరిగింది. రాయడానికి పరిమితం కాకుండా నాగేంద్ర శర్మ కరీంనగర్ జిల్లాలో సాగుతున్న కొండలు గుట్టల విధ్వంసం, క్వారీ పరిశ్రమ శతాబ్దాల





ప్రకృతి పరిసరాల విధ్వంసం గురించి ఎలుగెత్తి చాటారు. ఉద్యమ నిర్మాణంలో చురుకైన పాత్ర నిర్వహించారు. పిల్లల ఇష్టమే మా ఇష్టం అని ఆశీస్సులందించి కులాతీత వివాహం చేసి ఆదర్శంగా నిలిచారు. సౌజన్య మూర్తి, జన క్షేమం కోసం తపించే వ్యక్తిత్వం మూర్తీభవించిన రచయిత కథకుడు చరిత్రకారుడు జర్నలిస్టు స్నేహశీలి నాగేంద్ర శర్మ గారికి షష్టిపూర్తి జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో రచనలు చేయాలని మరెన్నో పురస్కారాలు సత్కారాలు అందుకోవాలని మరో నాలుభయ్యేళ్లు సమాజ హితైషిగా ఆరోగ్యంజీవించాలని ఆకాంక్షిస్తూ

సామాజిక తత్వవేత్త
బి ఎస్ రాములు,బీసీ కమిషన్ తొలి చైర్మన్,
హైదరాబాద్ 8331966987

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం సైనికునిలా పని చేయాలి

**నర్మెట్ట డిసెంబర్ 01 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధారవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్ లో మండల కార్యవర్గం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ....బీజేపీ పార్టీ ని బూత్ స్థాయి లో బలోపేతం చేసేందుకు రాష్ట్ర పార్టీ ఆదేశాలకు మేరకు గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అవగాహన కల్పించేలా బూ త్ స్థాయి కార్యకర్తలు పని చేయాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టే విధంగా ప్రతి బిజెపి కార్యకర్త సిద్ధంగా ఉండాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనగామ జిల్లాలో కాషాయ జెండా ఎగురవేసే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ఒక సైనికుల పనిచేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,బిజెపి జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి భైరవుని ఆంజనేయులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, మండల ఉపాధ్యక్షులు చిర్రా తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి ,మండల అధికార ప్రతినిధి మంద వాసుదేవ్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అవినాష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రంజిత్, ఓబిసి మండలం ప్రధాన కార్యదర్శి



మధు,బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, సత్యనారాయణ రెడ్డి, ఇట్టబోయిన రాజు, బండి వెంకన్న, జహంగీర్, కిరణ్, రాజు, నాయకులు నర్సింమా, ముకేశ్, లక్ష్మయ్య సిద్ధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం...

### పేద యువకుని వైద్యానికి దాతల సాయం

ధర్మపురి అనూహ్యంగా రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగి పోయి , ఉపాధి కోల్పోవడమే కాకుండా వైద్య ఖర్చులు భారమై రెండేళ్లుగా మంచానికే పరిమితమైన ఓ నిరుపేద యువకుడికి శస్త్ర చికిత్స కోసం ఫేస్బుక్ మిత్రులు రూ. 1.16 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం,మానవత్వం ప్రదర్శించిన నేపథ్యం ఇది. వివరాలలోకి వెళితే.... ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా , కొండూరు మండలం, కొమటికుంట గ్రామానికి చెందిన కోట రామకృష్ణ అనే యువకుడు రోడ్డుపైన తిరుగుతూ సెల్ ఫోన్స్ ఉపకరణాలు విక్రయిస్తూ బ్రతుకు బండి లాగే వాడు. రెండేళ్ల క్రితం దూరదృష్టవశాత్తూ, రోడ్డు ప్రమాదానికి గరికాగా కుడి కాలు విరిగింది. వైద్యంలో భాగంగా నాలుగుసార్లు శస్త్ర చికిత్స నిర్వహించారు. టైటానియం రాడ్లు వేయాలని , ఆరోగ్యశ్రీ పథకంలో అవి అందుబాటులో లేక పోవడంతో రూ. లక్షకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. రామకృష్ణ తండ్రి తమ కుటుంబానికి సంబంధం లేకుండా దూరంగా ఉంటుండగా, తల్లి కూలి పని చేస్తుంది. కుటుంబ పోషణ భారం అవుతుండగా వైద్యం చేయలేని స్థితిలో ఉన్నాడు. విషయం ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ కు అక్కడి మిత్రుల ద్వారా తెలువగా, స్పందించిన రమేశ్, రామకృష్ణకు వైద్యం కోసం సహాయం చేయాలని నవంబర్ 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన



ఎన్నారైలు ఇతర దాతలు రామకృష్ణ బ్యాంకు ఖాతాకు రూ. 1.16 లక్షలు విరాళం అందించారు. దాతల సాయంతో కొద్ది రోజుల్లో రామకృష్ణకు శస్త్ర చికిత్స జరుగుతుందని సామాజిక సేవా తత్పరుడు రేణికుంట కుంట రమేష్ తెలిపారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## చలో ఢిల్లీని విజయవంతం చేయండి

### కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు): కొత్త పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనే డిమాండ్ తో ఎస్సి కార్పొరేషన్ ఛైర్మెన్, మాదిగ జేఏసీ చైర్మన్ డా. పిడమర్తి రవి సారథ్యంలో ఈ నెల 12, 13 తేదీలలో ఢిల్లీ లో చేపట్టే కార్యక్రమాల కరపత్రాలను ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, సుంకే రవిశంకర్ లు ఆవిష్కరించారు. గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య ఆద్వర్యంలోని రూపొందించిన చలో ఢిల్లీ కరపత్రాలను ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య మాట్లాడుతూ.... నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనే డిమాండ్ తోపాటు ఎస్సి రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని, ఎస్సి వర్గీకరణ చేపట్టాలని, దామాషా ప్రాతిపదికన తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్లతో ఢిల్లీ సభ ఉంటుందన్నారు. ఈ నెల 12 న జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్ష, 13 న మహాధర్నా ఉంటుందని దుబ్బయ్య తెలిపారు. ఈ ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి మాదిగలు అధిక సంఖ్యలో



తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు కలమడుగు శేఖర్, పూడూరి సుధాకర్, గొల్లపల్లి అభి, మోతె రాకేష్, బోనగిరి నారాయణ, పసుల మహేష్, వెంకటేష్, సాజన్ తోపాటు పలువురు ఉన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం
## జాతీయ ఉపాధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** నవంబర్,26,27 తేదిల్లో ఏఐటియుసి జాతీయ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో జరిగిన జాతీయ మహాసభలలో భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా జనగామ జిల్లాకు చెందిన ఆకుల శ్రీనివాస్ ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గురువారం జనగామలో మాట్లాడుతూ.... తమ



ఎన్నికలో సహకరించిన ఎఐసిబిసిడబ్ల్యు మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఉజ్జయిని రత్నాకర్ రావు , జాతీయ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మరగొని ప్రవీణ్ కుమార్, ఎఐటియుసి జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి కి, కార్మికులకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ ఉపాధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్ ఎన్నిక పట్ల జనగామ సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు మంగళంపల్లి జనార్దన్, అదిసాయన్న, చొప్పరి సోమయ్య, పాతూరి సుగుణమ్మ, విజయ కుమార్, గొల్కొండ నాగరాజు, చామకూర యాకూబ్, మెటే శ్రీశైలం, కెమిడి మల్లయ్య, గొట్టెటి రాజు, లింగాల రాములు తదితరులు అభినందనలు తెలిపారు.





జనగామ పట్టణంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇబ్రహీం తల్లి, చెంచారపు నరేందర్ రెడ్డి తల్లి, గణేష్ వార్డు లో చింతకింది జ్ఞానేశ్వర్ లు ఇటీవల మరణించగా వారి, వారి కుటుంబ సభ్యులను కలిసి పరమర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన టిపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య

### శారీరక పరీక్షలకు సిద్ధమౌతున్న అభ్యర్థులలో
## ఆత్మ స్థైర్యాన్ని నింపిన ఎస్సై జె. పరమేశ్

**ఎల్కతుర్తి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎస్సై ,కానిస్టేబుల్ దేహదారుణ్య పరీక్షకు సిద్ధమవుతున్నటువంటి యువతి, యువకులకు కావలసినటువంటి



"షార్ట్ పుట్"ను అందజేసిన ఎల్కతుర్తి ఎస్సై జక్కుల పరమేశ్. ఎస్సై మాట్లాడుతూ.... యువతీ, యువకులకు ఈనెల 8 తేదీ నుండి ప్రారంభమయ్యే శారీరక పరీక్షకు సంబంధించిన పలు సూచనలు చేసినారు. అలాగే వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపినారు. యువతీ, యువకులు కష్టపడి శారీరక పరీక్షలు విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కానిస్టేబుల్ అభ్యర్థులు మాట్లాడుతూ.... ఎస్సై జక్కుల పరమేశ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కానిస్టేబుళ్లు వెంకన్న నాయక్, సోమేశ్వర్ నాయక్, మరియు కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులు పాల్గొన్నారు.

### ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం
## అసమానతలను అంతం చేద్దాం

### "ప్రపంచ ఎయిడ్స్ దినము"

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 01 (ప్రజామంటలు):** డా. యల్. వనజ, వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, ఇబ్రహీంపట్నంలో "ప్రపంచ ఎయిడ్స్ దినము" కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో



డాక్టర్ ఎల్. వనజ మాట్లాడుతూ.... ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా కృషి చేయాలని, మార్పు అనేది మన నుండే ప్రారంభం కావాలని అన్నారు. హెఐవి వ్యాపించు మార్గాలను వివరిస్తూ సురక్షితం కానీ లైంగిక సంబంధం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు, సురక్షితం కానీ రక్తమార్పిడి ద్వారా, సురక్షితం కానీ సిరంజిల ద్వారా వ్యాపిస్తుంది. దీని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి వివరించారు."ఎయిడ్స్ ను నిర్మూలిద్దం అసమానతలను అంతం చేద్దాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయభాస్కర్, శ్రీనివాస్, వెంకటేశం ఫార్మసిస్ట్ ఉదయ ప్రసాద్ రాజేందర్, ఉష, శారద, ఆశాలు, గ్రామ ప్రజలు మరియు కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు.



## యువతిని కాపాడిన పోలీసులకు అభినందన

### రివార్డు అందచేసిన సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు) సైబరాబాద్ పరిధిలోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు యత్నించిన ఓ యువతిని కాపాడిన మాదాపూర్ లేక్ పోలీసులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అభినందించి వారికి రివార్డులు అందజేశారు. మాదాపూర్ ఇన్స్పెక్టర్ తిరుపతి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. యువతిని రక్షించేందుకు ధైర్య సాహసాలు కనబర్చిన పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించి రివార్డులు అందజేశారు. భవిష్యత్తులోనూ ఎవరైనా ఆత్మహత్యలకు పాల్పడకుండా అప్రమత్తంగా వ్యవసహరించి వారి ప్రాణాలను కాపాడాలన్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్, దుర్గం చెరువు లేక్ పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్ కు చెందిన బోర్డ్ డ్రైవర్ ఎస్ మనోహర్, హైదరాబాద్ యాచ్ క్లబ్ కు చెందిన సెయిలింగ్ కోచ్ రజినీకాంత్ ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులు అందజేశారు. సైబరాబాద్ పరిధిలోని దుర్గం చెరువు వద్ద ఏర్పాటుచేసిన లేక్ పోలీసింగ్ సత్ఫలితాలు ఇస్తుందని సీపీ అన్నారు.నవంబర్ 29వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో మెహదీపట్నం రేతిబౌలి ప్రాంతానికి చెందిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న కుమారి హర్షిత (19) అనే యువతి మనిసిక ఒత్తిడి కారణంగా అకస్మాత్తుగా వంతెన మీద నుంచి చెరువులోకి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.బ్రిడ్జ్ పై పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న లేక్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ నవీన్ కుమార్ వెంటనే అప్రమత్తమై దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి కింది ఉన్న లేక్ పోలీసులను అప్రమత్తం చేశారు. మాదాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్, తెలంగాణ టూరిజం డిపాటంమెంట్ కు చెందిన బొట్ డ్రైవర్ మనోహర్, హైదరాబాద్ యాచ్ క్లబ్ కు చెందిన రజనీకాంత్ తొబ్ కలిసి ఆ యువతిని రక్షించి అఖఖీ చేసి, దగ్గర్లో ఉన్న హాస్పిటల్ కు తరలించారు. అనంతరం అమ్మాయి పరిస్థితి నిలకడ నిలకడగా ఉందని తెలుసుకున్నాక వారి తల్లిదండ్రులను పిలిచి వారి సమక్షంలో కౌన్సిలింగ్ చేసి ఇంటికి పంపించారు.

## అయ్యో కవిత జైలుకెళితే..

# నాపై పోటీయో?

### ఎవరు వేటాడి పోటికీ దిగుతారంటూ అర్వింద్ ట్వీట్

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు) ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరును ఈడీ ప్రస్తావించడంపై బీజేపీ ఎంపీ అర్వింద్ స్పందించారు. కవిత జైలుకెళ్తే ఎన్నికల్లో తనమీద ఎవరు పోటీచేస్తారని అంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు. అయ్యయ్యో..ఇప్పుడు ఎలెక్షన్లల నా మీద ఎవరు వెంటాడి, వేటాడి నిలవడతరు అని అర్వింద్ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల అర్వింద్‌పై కవిత ఘాటుగా విమర్శలు చేశారు. ఎన్నికల్లో వేటాడుతామని, నిజామాబాద్ చౌరస్తాలో చంపుతామని బెదరించారు. దీంతో అర్వింద్ దీనిని దృష్టిలో పెట్టుకని ట్వీట్ చేయడం గమనార్హం. ఇకపోతే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామాలు చోటుచేసు కున్నాయి. లిక్కర్ వ్యాపారి అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరును ఈడీ చేర్చింది. ఆమెతోపాటు అరబిందో



ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి, ఏపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా మొత్తం 36 మంది పేర్లను నమోదుచేసింది. కీలక నిందితుడు విజయ్ నాయర్‌కు సౌత్ గ్రూప్ నుంచి రూ. 100 కోట్లు అందాయని, ఈ గ్రూప్‌ను కవిత, శరత్‌చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి లీడ్ చేశారని వెల్లడించింది. ఆధారాలు దొరక్కుండా 10 మొబైల్ ఫోన్స్‌ను కవిత డ్యామేజ్ చేయడం, మార్చడం వంటి చర్యలకు పాల్పడ్డారని, ఇందులో 6209999999 ఫోన్ నంబర్‌తో మాట్లాడినప్పుడు ఆరు ఫోన్లు, 8985699999 ఫోన్ నంబర్‌తో నాలుగు ఫోన్లు మార్చినట్లు, ధ్వంసం చేసినట్లు ఈడీ పేర్కొంది.గత ఏడాది సెప్టెంబర్ 1 నుంచి ఈ నెల ఆగస్టు వరకు ఈ చర్యలకు పాల్పడ్డట్లు రిపోర్టులో వివరించింది. స్కామ్‌తో సంబంధం ఉన్న 36 మంది నిందితులు,అనుమానితులు 170 ఫోన్లను మార్చారని, తాము కేవలం 17 ఫోన్లను రికవరీ చేయగలిగామని తెలిపింది. మిగతా ఫోన్లను ఆధారాలు దొరకకుండా నిందితులు ధ్వంసం చేశారని, అవి దొరికి ఉంటే ముడుపుల లెక్క ఇంకా ఎక్కువగా ఉండేదని ప్రధానంగా ప్రస్తావించింది. ధ్వంసమైన 153 ఫోన్ల విలువ కోటీ 38 లక్షల వరకు ఉంటుందని వెల్లడించింది.



## సుప్రీంలో మహిళా ధర్మాసనం ఏర్పాటు

న్యూఢిల్లీ,డిసెంబర్1(ప్రజామంటలు) సుప్రీంకోర్టులో మరోసారి పూర్తి మహిళా ధర్మాసనం ఏర్పాటైంది. చరిత్రలో ఇది మూడోసారి కావడం గమ నార్హం. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనాన్ని సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ బుధవారం నియమించారు. గురువారం నుండి ఈ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. వివాహ వివాదాలకు సంబంధించిన 10 బదిలీ పిటిషన్లు, పది బెయిల్ పిటిషన్‌లను విచారించనున్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం 27మంది న్యాయమూర్తులు ఉండగా, ముగ్గురు మహిళా న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. వారు జస్టిస్ హిమా కోహ్లీ, బి.వి.నాగరత్న, జస్టిస్ త్రివేదిలు. వీరిలో జస్టిస్ కోహ్లీ పదవీకాలం సెప్టెంబర్ 2024తో ముగియనుంది. జస్టిస్‌త్రివేది పదవీకాలం 2025వరకు ఉంది. జస్టిస్ నాగరత్న పదవీకాలం 2027 వరకు ఉండగా, ఆమె సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రేసులో కూడా ఉన్నారు. 2027లో ఆమె 36రోజుల పాటు సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అప్పుడు సుప్రీంకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా కూడా ఘనతను సాధిస్తారు. 2013లో మొదటిసారి జస్టిస్ జ్ఞాన్ సుధా మిశ్రా, జస్టిస్ రంజనా ప్రకాష్ దేశారులతో సుప్రీంకోర్టులో మహిళా బెంచ్ ఏర్పాటైంది. 2018 సెప్టెంబర్ 5న జస్టిస్ ఆర్.భానుమతి, జస్టిస్ ఇందిరా బెనర్జీలతో రెండో సారి ధర్మాసనం ఏర్పాటై పలు విచారణలు చేపట్టింది.



## పల్లెలు బాగుంటేనే

# మనమంతా బాగుంటాం

### నీటి సమస్యను పరిష్కరించిన సిఎం కెసిఆర్

### పల్లె నిద్రలో భాగంగా నాగసానిపల్లిలో పర్యటించిన మంత్రి

వనపర్తి,డిసెంబర్1(ప్రజామంటలు) పల్లెలు బాగుంటేనే ప్రపంచం బాగుంటుంది మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ముఖ్య



మంత్రి కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. ప్లలెలు ఒకప్పుడు తాగునీటి కోసం తండ్లాడేవని, మిషన్ భగీరథతో నేడు ఆ సమస్య పూర్తిగా సమసి పోయిందన్నారు. పల్లెనిద్రలో భాగంగా వనపర్తి జిల్లా నాగసానిపల్లిలో గురువారం ఉదయం ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి రాకతో గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. ఒకనాడు వలసెల్లిన కుటుంబాలు వెనక్కి వచ్చాయని చెప్పారు. బీడుభూములు సస్యశ్యామలమయ్యాయని, పంట రాశులతో పల్లెలు కళకళలాడుతున్నాయని తెలిపారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు బాగయ్యాయని, ప్లలెప్రగతితో గ్రామాలు పరిశుభ్రమయ్యాయని చెప్పారు. పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం నిర్మాణంతో పల్లెలకు కొత్త శోభ వచ్చిందని వెల్లడించారు.

ప్రతి గ్రామానికి ట్రాక్టర్, నీళ్ల ట్యాంక్ కేటాయింపుతో చెత్త సేకరణ, చెట్ల పెంపకానికి ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపు ఫలితంగానే ఇవన్నీ సాధ్యమ య్యాయని తెలిపారు. దేశంలోని మరే రాష్ట్రంలో ఇలాంటి పథకాలు అమలుకావడం లేదని స్పష్టం చేశారు.

# సునందపుష్కర్ మృతి కేసు

### మరోమారు శశిధరూర్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ,డిసెంబర్1(ప్రజామంటలు) సునంద పుష్కర్ మరణం కేసులో పాటియాల హౌస్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఢిల్లీ పోలీసులు అప్పీలు చేయడంతో ఢిల్లీ హైకోర్టు గురువారం కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌కు నోటీసు జారీ చేసింది. సునంద పుష్కర్ మరణం కేసులో పాటియాల హౌస్ కోర్టు 2021 ఆగస్టు 18న శశి థరూర్‌ను కేసు నుంచి విముక్తుని చేస్తూ తీర్పు చెప్పింది. కాగా ఢిల్లీ పోలీస్ గురువారం ఆ తీర్పును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులను ఆశ్రయించారు. ఆగస్టు 18, 2021న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేయడంలో జాప్యాన్ని క్షమించాలని కోరుతూ పోలీసులు చేసిన దరఖాస్తుపై థరూర్‌ను హైకోర్టు స్పందన కోరింది. కేసుకు సంబంధించిన కాపీలు, డాక్యుమెంట్లను తమ వద్ద ఉంచుకోవాలని కూడా ఆదేశించింది.న్యాయమూర్తి డికె శర్మ పిటిషన్ కాపీని శశి థరూర్ న్యాయవాదికి అందజేయాల్సిందిగా ఢిల్లీ పోలీసుల తరఫు న్యాయవాదిని ఆదేశించారు. శశి థరూర్ తరఫు న్యాయవాది తమకు వినతి(ప్లీ) కాపీని పంపలేదని, కావాలనే తప్పుడు ఈమెయిల్‌కు పంపించారని వాదించారు. తదుపరి కేసు విచారణను 2023 ఫిబ్రవరి 7న



చేపట్టనున్నట్లు హైకోర్టు పేర్కొంది. ఢిల్లీలోని ఓ లగ్జరీ హోటల్‌లో 2014 జనవరి 17న సునంద పుష్కర్ చనిపోయి ఉండడాన్ని కనుగొన్నారు. అప్పట్లో శశిథరూర్ అధికారిక బంగ్లా మరమ్మతు పనులు జరుగుతుండడంతో శశిథరూర్, ఆయన భార్య సునంద పుష్కర్ అక్కడి లగ్జరీ హోటల్‌లో బస చేశారు. ఆత్మహత్యకు పురికొల్పడం, క్రూరత్వాన్ని ప్రదర్శించడం వంటి ఐపిసి సంబంధిత అంశాల కింద థరూర్ మీద కేసయితే బుక్ చేశారు. కానీ కేసులో ఇప్పటి వరకు అరెస్టయితే చేయలేదు. కాగా ఆ కేసులో తన క్లయింట్ తప్పు చేసినట్లు ఎలాంటి సాక్షాధారాలు లేవని శశిథరూర్ తరఫు న్యాయవాది వాదించారు.

# కస్టమర్ల మెయిల్‌కు ఒటిపి: ఎస్‌బిఐ

ముంబై,డిసెంబర్1(ప్రజామంటలు) కస్టమర్లకు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు మరింత సురక్షితంగా అందించేందుకు ఎస్బీఐ చర్యలు చేపట్టింది. ఇంటర్నెట్ లావాదేవీలు చేయాలంటే ఇకపై రిజిస్టర్డ్ ఈ మెయిల్ అడ్రస్ కు వచ్చిన ఓటీపీని వాడాల్సి ఉంటుంది. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎస్బీఐ అధికారిక ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసింది. ఇప్పటి వరకు బ్యాంక్ ఖాతాకు లింక్ చేసిన ఫోన్ నెంబర్ కు ఓటీపీ వచ్చేది. దాన్ని ఉపయోగించి ఆన్ లైన్ బ్యాంకింగ్ చేసేవాళ్లు. దీనివల్ల హ్యాకర్లు ఓటీపీని దొంగలించి బ్యాంక్ ఖాతాని ఖాళీ చేసే అవకాశం ఉంది. ఈ - మెయిల్ ఓటీపీ వెరిఫికేషన్ ద్వారా సెక్యూరిటీ పెరుగుతుంది. ఈ సేవలు పొందాలంటే ఇంటర్నెట్ బ్యాంకింగ్ లో ప్రొ÷ల్ ఓపెన్ చేయాలి. అందులో ఉన్న హై సెక్యూరిటీ ఆప్షన్ క్లిక్ చేసి, ఈ -మెయిల్ ఆప్షన్ పై సెలక్ట్ చేసుకోవాలి. దీంతో ఈ మెయిల్ ఓటీపీ వెరిఫికేషన్ ఎనేబుల్ అవుతుంది. అంతేకాకుండా బ్యాంక్ నుంచి అకౌంట్ వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ నెంబర్లు చెప్పమని బ్యాంకుల నుంచి నుంచి ఎలాంటి ఫోన్ కాల్స్ రావు. ఏ వినియోగదారుడు వాటికి రెస్పాండ్ అవ్వాల్సిన పనిలేదు. కాకపోతే ఆన్ లైన్ బ్యాంకింగ్ చేసేటప్పుడు కాస్త అప్రమత్తంగా ఉండాలని మాత్రం ఎస్బీఐ సూచించింది.



## రాహుల్ యాత్రలో పాల్గొన్న నటి స్వరాభాస్కర్

ఉజ్జయిన్,డిసెంబర్1(ప్రజామంటలు): మధ్య ప్రదేశ్‌లో రాహుల్ జోడోయాత్ర ఆగుతోంది. తాజాగా ఉజ్జయిన్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో గురువారం నటి స్వరా భాస్కర్ పాల్గొంది. రాహుల్ గాంధీ, స్వరా భాస్కర్ కలిసి నడిచిన ఫోటోలను నేషనల్ కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్‌లో షేర్ చేసింది. స్వరా భాస్కర్ అనేక అంశాలపై చాలా ధైర్యంగా అభిప్రాయాలు వెల్లిబుచ్చుతుంటారు. ఇదివరలో సినీ ప్రముఖులు అమెల్ పాలేకర్, సంధ్యా గోఖలే, పూజా భట్, రియాసేన్, సుశాంత్ సింగ్, మోనా అంబేగోంకర్, రష్మీ దేశాయ్, ఆకాంక్ష వంటి వారు కూడా రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదంటే ఎలా ?

### అలా అయితే పదిఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారు: జీవన్ రెడ్డి

సిద్ధిపేట,డిసెంబర్1(ప్రజామంటలు) ఢిల్లీ లిక్కర్ స్కాంతో ఎమ్మెల్సీ కవితకు సంబంధం లేకుంటే విచారణకు సహకరించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రూ.100 కోట్ల నిధుల మళ్లింపులో ఆమె పాత్ర ఉందని ఈడీ విచారణలో తేలిందని చెప్పారు. స్కాంతో సంబంధం లేనప్పుడు కవిత 10 ఫోన్లు ఎందుకు ధ్వంసం చేసిందని ప్రశ్నించారు. సాక్ష్యాలు తారుమారుచేయడం కూడా నేరమేనని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం ఉంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగదని జీవన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా వచ్చి ఉంటే లక్షల కోట్ల రూపాయలు ఆదా అయ్యేవని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల్లో రాష్ట్రంపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రశ్నించడం, హక్కుల సాధనలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఏ హోదా లేనప్పుడే మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పుకునే కేసీఆర్.. ఇప్పుడు సీఎం అయ్యుండి తెలంగాణ హక్కుల్ని కాపాడుకోలేకపోవడం ఆయన అసమర్ధతకు నిదర్శనమన్నారు. చట్టాలపై అవగాహన ఉన్నవారే చట్టసభల్లో ప్రాతినిధ్య వహించాలని సూచించారు.

## కులవృత్తులను ఆదరిస్తున్న కెసిఆర్

### గోదావరిలో చేపపిల్లలను వదిలిన కొప్పుల

జగిత్యాల,డిసెంబర్1(ప్రజామంటలు) రాష్ట్రంలో కులవృత్తులు అంతరించకుండా కాపాడేందుకు సీఎం కేసీఆర్ అనేక పథకాలను సబ్సిడీపై అమలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలం గోదావరిలో రెండు లక్షల చేప పిల్లలను నీటిలో నీటిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడీపై అందజేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీలను ఏర్పాటు చేసి నూతన భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్వేషాలు రెచ్చగొడుతున్న షర్మిల

### షర్మిలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### టీఎస్ రెడ్కో చైర్మన్ సతీశ్ రెడ్డి ఫిర్యాదు

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు) వైఎస్సార్‌టీపీ అధ్యక్షు రాలు షర్మిల విద్వేషాలను రెచ్చగొడుతున్నారని టీఎస్ రెడ్కో చైర్మన్ సతీశ్ రెడ్డి అన్నారు. అహంకారంతోనే ఆమె మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పాలకులను టెర్రరిస్టులని, ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రగిల్చేలా మాట్లాడిన షర్మిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను, తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులను ఉగ్రవాదులతో పోల్చి అవమానించారని మండిపడ్డారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయేలా శాంతియుతంగా సాగిన ఉద్యమాన్ని షర్మిల ఉగ్రవాదంతో పోల్చడం ఆమె అహంకారానికి నిదర్శనమన్నారు. వైఎస్ కుటుంబం తెలంగాణ వ్యతిరేకని విమర్శించారు. సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. తెలంగాణను ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌తో పోల్చిన షర్మిలకు గవర్నర్ తమిళిసై అపాయింట్‌మెంట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆమెపై గవర్నర్ ఎందుకు సానుభూతి చూపిస్తున్నారని నిలదీశారు. తమిళిసై తెంగాణకు గవర్నరా లేదా ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌కా అనేది చెప్పాలన్నారు. గవర్నర్ తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తున్నారా..? లేకపోతే బీజేపీ దానికి అనుకూలంగా, అనుబంధంగా పనిచేస్తున్న ఇతర పార్టీల కోసం పనిచేస్తున్నారో సమాధానమివ్వాలన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో

# 3,897 పోస్టుల భర్తీ

### పోస్టుల మంజూరుపై మంత్రి హరీష్ రావు హర్షం

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజామంటలు) ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,897 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. వివిధ కేటగిరీల్లో తొమ్మిది వైద్య కళాశాలలు, అనుబంధ హాస్పిటళ్లకు పోస్టులను మంజూరు చేసింది. ఈ మేరకు ఉద్యోగాల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతులు జారీచేసింది. రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, జనగామ, నిర్మల్‌లోని మెడికల్ కాలేజీలు, వాటికి అనుబంధంగా ఉన్న హాస్పిటళ్లకు ఈ పోస్టులను మంజూరు చేసింది. వీటిలో ఒక్కో కాలేజీకి 433 పోస్టులను కేటాయించింది. వైద్య కళాశాలలకు కొత్తగా పోస్టులు మంజూరు చేయడంపట్ల మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆరోగ్య తెలంగాణ దిశగా మరో ముందడుగు పడిందని అన్నారు. అందరికీ సరైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు.






ఇబ్రహీంపట్నం మండలం గోధూరు లోని 4వ అంగన్వాడీ కేంద్రంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి జగన్ రావు ఆధ్వర్యంలో బాలమృతం, కోడిగుడ్లు, పంపిణీ చేస్తూ పిల్లల గ్రోత్ తీయడం జరిగింది. పాల్గొన్న అంగన్వాడి టీచర్స్ ఏ. ఈశ్వరి, ఆశా కార్యకర్త విజయ

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్



ఒక కోటి 28 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. 128 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందించారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యదిగిరి మాట్లాడుతూ.... పేదింటిఆడపడుచులకు పెద్దన్నగా కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందని, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. రాబోయే రోజులలో( బిజెపి) కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ గుజ్జ సంపత్ రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, జనగామ జడ్పీటీసీ నిమ్మతి దీపిక, ఎంపీపీ కళింగ రాజు, బైరగొని యాదగిరి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు బొల్లం శారద తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ ప్రతి ఒక్కరి భాధ్యత

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు

**జమ్మికుంట డిసెంబర్ 01 (ప్రజామంటలు):** సర్వ్ పీపుల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రాచమల్ల రాజశేఖర్ ను గురువారం జమ్మికుంట మున్సిపల్



చైర్పర్సన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు కమిషనర్ కే. సమ్మయ్య ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమాజాసేవ చేయడం ప్రతి ఒక్కరి భాధ్యత అని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ చేసిన స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల సమాజంలో ఉన్న పేద ప్రజలకు చేయూత నందించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు శ్రీపతి నరేష్, కూతడి రాజయ్య, మారపల్లి బిక్షపతి, పాతకాల రమేష్, పిట్టల రమేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సంజయ్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన అల్లిపూర్ గ్రామ నాయకులు

## ఎయిడ్స్ వ్యాధి అవగాహన ర్యాలీ

**కొడిమ్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం జూనియర్ కళాశాల ఆవరణం నుండి అంగడి బజారులోని మహాత్మా గాంధీజీ విగ్రహం వరకు ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన ర్యాలీ తీసి, మానవహారం నిర్వహించినారు. తదుపరి




కళాశాలలో జరిగిన ఎయిడ్స్ వ్యాధి అవగాహన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ మాట్లాడుతూ....ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ వ్యాధికి ఎలాంటి మందు లేదని, నివారణ ఒకటే మార్గం అని సూచించారు. అలాగే ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కల్పించడంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పోతరవేణి తిరుపతి, అధ్యాపకులు ఇందుర, నర్సయ్య, బాలకృష్ణరెడ్డి, ప్రభాకర్, జయపాల్ రెడ్డి, భాస్కర్, సుమన్, జయశీల, అనిల్ కుమార్, బాలాజీ సింగ్, ప్రవీణ్ కుమార్, ఆఫీస్ సిబ్బంది, ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

### నిజాం విముక్త పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

### సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్

**జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు యువత సరైన దృక్పథంతో ముందుకు సాగాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. నిజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బిఎల్ ఎన్ గార్డెన్ లో యువ సమ్మేళనాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 3000 మంది యువతీ,యువకులు ఈ సమ్మేళనంలో పాల్గొనగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవా ప్రముఖ్ వాసుజీ, సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ లు భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, నిజాం విముక్త పోరాట స్ఫూర్తి గాథలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో యువకులు ప్రాణత్యాగం చేశారని, అలాంటి అమరవీరుల చరిత్ర నేటి యువత తెలుసుకోవాలన్నారు. విద్యతోపాటు దేశభక్తి, సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే ఈ దేశం అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. 1947 ఆగస్టు15 న దేశమంతా స్వాతంత్ర సంబరాల్లో మునిగి ఉండగా నిజాం పాలన లోని తెలంగాణ ప్రాంతం రజాకర్ల అకృత్యాలకు బలిఅయిందన్నారు. అత్యంత దూరంగా మహిళలను మానభంగం చేయడమే కాకుండా నిజాముకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యువకులను అత్యంత పాశవికంగా చంపారని తెలిపారు. నిజాం కు వ్యతిరేకంగా నా కవులు కళాకారులను సైతం రజాకర్ మూకలు విడిచిపెట్టలేదని తెలిపారు సుధాకర్లకు వ్యతిరేకంగా కథనాలు రాసిన పత్రిక సంపాదకుడు సోయపుల్లకాన్ను చేతులు నరికి హత్య చేశారన్నారు దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కొమురం భీం, నారాయణరావు పవర్ లాంటి ఎందరు పోరాట యోధులు నిజాలు బాలల నుండి హైదరాబాదు రాష్ట్రాన్ని





విముక్తం చేయడం కోసం పోరాడి ప్రాణాలర్పించారన్నారు అలాంటి వీరుల చారిత్రక గాథలను నేటి యువత తెలుసుకోవాలన్నారు నైజాం పాలన అంతమైనప్పటికీ నేటికీ కూడా నిజాం వారసులం రూపంలో తెలంగాణను మళ్ళీ నిజాం పాలన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి వ్యక్తులు శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను పెరగకుండా నివారణ, సోకకుండా జాగ్రత్తలు, అవగాహన ఎంతో అవసరమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మక%శీ%చ, జనగామలో ఎన్.ఎస్.ఎస్. ఏర్పాటు చేసిన సమావేశ అధ్యక్షులు, ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆఫ్జల్ విద్యార్థులకు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం మొదటి యూనిట్ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (ఎచ్.ఐ.వి.) ద్వారా ఎయిడ్స్ సోకుతుందని, కలుషితమైన రక్త మార్పిడి చేయడం వలన, అనేకమైన లైంగిక సంబంధాల వల్ల కూడా సోకుతుందని విద్యార్థులకు వివరించారు.ఎన్.ఎస్.ఎస్. రెండో యూనిట్ పోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ విద్యార్థులనుద్దేశించి ఎయిడ్స్ సోకిన వ్యక్తి సరియైన ఆహారము, పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటూ, వైద్య చికిత్సలు పాటించవలసిందిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినదని, ఎయిడ్స్ అనేది ఒక "అంటూ వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి " అని, ఎయిడ్స్ సోకిన వారిని సమాజం నుండి వెలి వేయకుండా వారికి ప్రభుత్వం అందించే వివిధ రకాల వైద్య సేవలు అందే విదంగా చూడాలని, సాటి మనిషిగా వారికి మనోధైర్యాని ఇవ్వాలని తెలిపారు. సమావేశం అనంతరం ధర్మకంచ ఏరియాలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ రంగన్న, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ సవ్వాసి




శ్రీనివాస్, పారామెడికల్ గ్రూప్ స్టాఫ్ ప్రియదర్శిని, రేఖా, శంకర్ అధ్యాపకులు డాక్టర్ వరూధిని, సమ్మయ్య, తిరుమలేష్, రజిత, రత్నాకర్, సలీమ్, సురేష్, అశోక్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భాజపా మండల కార్యవర్గ సమావేశం

**తరిగొప్పుల నవంబర్ 01 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం స్థానిక కృష్ణ గీతా మందిరం నందు మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బల్లా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం మండలంలోని పూర్తిస్థాయి పోలింగ్ బూత్ కమిటీలను డిసెంబర్ 10 లోపు పూర్తి చేయాలని సూచించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి గడప గడపకు తీసుకొని వెళ్లి వారికి తెలియజేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో బిజెపి ప్రతి కార్యకర్త తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజాక్షేత్రంలో ఉంటూ అధికార పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పబోజు రాం బ్రహ్మచారి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్, భాష బోయిన



సుధాకర్, మేకల కిష్టయ్య, రాజు ముప్పిడి రమేష్, గొలుసుల శ్రీధర్, ఇరుమళ్ళ సంతోష్, మేడల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గలమెత్తాలే చాడా వెంకటరెడ్డి

**హుస్నాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సిపిఐ జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచేందుకు గ్రామాల్లో సమావేశాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గట్టేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు సిపిఐ శ్రేణులు కదంతొక్కి కదళికలిసి



హుస్నాబాద్ నియోజకవర్గ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై దృష్టి సారించి నిరంతరం నిరుపేద కుటుంబాలకు న్యాయం కోసం సిపిఐ నాయకులు, కార్యకర్తలు గొంతెత్తి నినదించాలని చాడ వెంకటరెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసేంతవరకు పోరాటం సాగించాలని,గౌరవెల్లి గండిపెల్లి ప్రాజెక్టుల నిర్మాణం కోసం సిపిఐ పోరాట ఫలితమేనని పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేంత వరకు కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలి చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 8నుడి రావాలని చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్,హన్మకొండ జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, కర్రె బిక్షపతి, నియోజకవర్గం నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, అదరి శ్రీనివాస్, అందే స్వామి, బోయిని అశోక్, కోహెడ సృజన్ కుమార్, మారుపాక అనిల్ కుమార్, జాగీర్ సత్యనారాయణ, యెడల వనేష్, కనుకుట్ల శంకర్, కర్రె లక్ష్మన్, బత్తుల బాబు, హుస్నాబాద్ అక్కన్నపెట, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, కొహెడ, మండలాల సిపిఐ కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, నాగిల్ల లక్ష్మారెడ్డి, కొంగల సదయ్య, ఉట్కురి రాములు, ముంజ గోపి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాల్లు గూడ పద్మ, మంచాల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటియూసి రాష్ట్ర

## కౌన్సిల్ సభ్యులుగా మ్యాకల సాయిశ్వరి

**జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ నెల 27, 28, 29 తేదీలలో యాదాద్రి గుట్టలో జరిగిన ఏఐటియుసి రాష్ట్ర మూడో మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలుగా జగిత్యాలకు జిల్లా చెందిన అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు అంగన్వాడీ టీచర్లు, సూపరువైజర్లు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సాయిశ్వరి మాట్లాడుతూ.... అంగన్వాడీ టీచర్ల సమస్యల సాధనలో రాష్ట్ర ప్రభుత్వంకి తెలియజేస్తూ హక్కుల కై పోరాటం చేస్తానని, ఈ పదవీతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.



### జనగామ మండల

## కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవ ఎన్నిక

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ పిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , టీపీసీసీ మాజీ



అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి సూచలతో ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి అధ్యక్షత జనగామ మండల సమావేశం ఏర్పాటు చేసి మండల కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా, వట్నాల రామకృష్ణ, గుజ్జుల మధు, యం.డి. సర్వర్, కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సలేంద్ర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కశిరెడ్డి మల్లారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు బడికె కృష్ణ, కట్ట కృష్ణ, నామాల రాజు, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పరుశురాములు, ఎల్లంల గ్రామ అధ్యక్షుడు బిర్రు నరసింహులు, వెంకిర్యాల గ్రామ అధ్యక్షుడు మద్దెల ప్రసాద్, మరిగడి ఉప సర్పంచ్ కురాకుల నాగరాజు, మరిగడి పెద్దతండా గ్రామ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్, కుర్రెముల రవి, బత్తిని నిఖిల్, మునిగే కళ్యాణ్ కుమార్, గుగులోత్ లక్క తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాలలో "నైజం విముక్త స్వాతంత్ర అమృత మహోత్సవాల యువ సమ్మేళనం" కు బయలుదేరిన ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామ యువకులు

### మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితలను

## కలిసిన టీఎన్జీవో నాయకులు

**జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రిచే జగిత్యాల జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా జగిత్యాలకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత మరియు మంత్రి హరీష్ రావుని టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్





కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలు మరియు ప్రయో జనాల గురించి వారితో చర్చించగా ఎమ్మెల్సీ మరియు మంత్రి ముఖ్యమంత్రి తో చర్చించి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోనాయకులు సాహెద్ బాబు, రవీందర్, మధుకర్ పాల్గొన్నారు.

## ఏకెవిఆర్ లో ఎయిడ్స్ అవేర్ నెస్ ర్యాలీ

**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ ఏకేవీఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో 200 విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ




చేతుల్లో ప్లకార్డులు విభిన్నమైన నినాదాలు చేస్తూ ఎయిడ్స్ వంటి భయంకరమైన వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీధర్ల కుమారస్వామి, చిట్యాల నరేష్, ఐలయ్య, శ్రీనివాస్, రమేష్, రాజు, సుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ బస్టాండుకు
# వచ్చే బస్సులకు ఇన్ అవుట్ ఉండాలి
### ట్రాఫిక్ అంతరాయంతో ఇక్కట్లు పడుతున్న ప్రజలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ బస్ స్టాండ్ లోనికి వచ్చే బస్సులకు ఇన్ అవుట్ లేకపోవడంతో ఇష్టా రీతిలో వాహనాలు ఎదురు ఎదురుగా రావడం మూలాన ట్రాఫిక్ అంతరాయంతో



ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. వాస్తవానికి అన్ని బస్టాండ్లకి ఇన్ అవుట్ ఉంటుంది కానీ, అనాధగా మిగిలిన ముల్కనూర్ బస్టాండ్ ఏ డిపో పరిధిలోకి వస్తుందో ఎవరికి విన్నవించాలో తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లాలు మారిన డిపోలు ఏ జిల్లా పరిధిలో ఉన్నాయో తెలియని గందరగోళం. హుజురాబాద్ డిపో హనుమకొండ డిపో ఎవరు సరిగ్గా పట్టించుకోక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఇదే కాకుండా నిత్యం వేలాది మంది విద్యార్థులు, ప్రజలు హనుమకొండ, సిద్దిపేట, హుజురాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. కనీసము మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు, విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం ఎవరు చూపుతారో తెలియని పరిస్థితి నెలకొంది.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను
# వెంటనే సస్పెండ్ చేయాలి
### యుఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ధర్నా

**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ స్కూల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ%ా%. ప్రిన్సిపల్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, 25 మంది విద్యార్థులను కంక బొంగు కట్టలతో కొట్టి హాస్పిటల్ పాలు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను కొట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల విచక్షణారహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. అనంతరం ఎంఈఓకు వినతి పత్రం సమర్పించారు. ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిదురాల సురేష్, మండల అధ్యక్షులు చింటూ, శివ, సందీప్, రాకేష్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మొక్కను అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జి. రవి మరియు ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ బి.ఎస్. లతా, లోకల్ బాడీ కలెక్టర్ మకరంద

## హరిహర క్షేత్రంలో గణపతి
# పూజ హెూమం, అన్నదానం

**చిగురుమామిడి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సహస్ర మోదక గణపతి హెూమం జరిగింది. గ్రామంలోని హరిహర క్షేత్రంలో గురువారం అంగరంగ వైభవంగా గణపతి పూజ పురాణం



మహేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో గుజ్జ రాజన్న శర్మ పవన్ శర్మ కిరణ్ శర్మ శ్రవణ్ శర్మ తో పాటు కొంతమంది అయ్యగార్లు హాజరై పూర్ణాహుతి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందే స్వరూప ఉప సర్పంచ్ తోట సతీష్ కంది రాజశేఖర్ రెడ్డి చింతపూల విజయకుమార్ ఆలయ కమిటీ చైర్మన్ కొడకండ్ల కృష్ణమూర్తి కొడకండ్ల సాంబమూర్తి పుల్లూరి రాజు చింతపూల ఆంజనేయులు చింత పూల రవి, వార్డ్ మెంబర్లు డాక్టర్ శ్రీనివాస్, చింతపూల శ్యామల, అప్పల యశోద, ఆలయ కమిటీ బత్తిని వైకుంఠం, కూన సంతోష్, గట్టు ఎల్లయ్య, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి, విలేకరి సోన్నాయిల భరత్, డాక్టర్ రాజేందర్, బుర్ర జగన్, కేతిరెడ్డి రాజయ్య, అల్ల%శీ%కి రవీందర్, వినిశెట్టి కిషన్ తదితరులు పాల్గొన్నారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, గాదే రఘునాథ్ రెడ్డి కుట్ల శ్రీనివాస్ లు కలిసి భక్తులకు గ్రామస్తులకు మహా అన్నదానం చేయడం జరిగింది.

## వికలాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేసి
# దివ్యంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** వికలాంగుల సంక్షేమం, సమస్యల పరిష్కారము సమగ్ర అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్వతంత్రంగా కొనసాగిన వికలాంగ మంత్రిత్వ శాఖను కెసిఆర్ స్త్రీ –శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి దివ్యాంగ సమాజానికి తీరని అన్యాయం చేశారని, వికలాంగ కార్పొరేషన్ ను గాలికొదిలేశారని, ప్రభుత్వం వద్ద ఉన్న పెండింగ్ సమస్యల విషయంలో పట్టించుకోకుండా ద్రోహం చేస్తున్నారని మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ మండిపడ్డారు. డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం కంటే ముందే ప్రభుత్వం పెండింగ్ సమస్యల పరిష్కారం విషయంలో స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనగమ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి జాయింట్ కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈధర్నాకు జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా కన్వనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎం.ఎస్.పి. జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ చుంచు రాజు మాదిగ, (స్టే) ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సందేన రవీందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఆల్వాల నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈగ చక్రపాణి, ఉపాధ్యక్షుడు గద్దం అంజయ్య,



లింగాలఘనపురం మండల కన్వీనర్ గద్దం సోమరాజ్, గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య, ఎం.ఎస్.పి. నాయకులు చడా ఏలీయా, పాకాల కుమారస్వామి, అంతగల్ల మధు, వికలాంగులు, విహెచ్పిఎస్ నాయకులు రవి, మహేందర్ కుమార్ సాగర్ పాల్గొన్నారు.

# ఓటరు నమోదు మార్పులు, చేర్పులు వంద శాతం పూర్తి చేయాలి

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్యతో కలిసి ఓటరు నమోదు పై ఈఆర్వోస్, ఏఈఆర్వోస్ బూత్ లెవెల్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... స్పెషల్ సమ్మరీ రివిజన్ లో చేపట్టిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించి రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన కార్యక్రమాలను నూరు శాతం లక్ష్యం చేరాలని అన్నారు. ఓటరు జాబితా పేరు చేర్పులు నమోదు మార్పులు చనిపోయిన ఓటరు ఓటరు వివరాలు అడ్రస్ చేంజ్ తదితర అంశాలను పక్కాగా అప్డేట్ చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండి వారు ఓటర్ నమోదుకు ఓటరు హెల్ప్ లైన్, గరుడ, ఎన్విఎస్పి తదితర యాప్ ల ద్వారా కూడా ఓటర్ నమోదు వివరాలు మార్పులు తదితర విషయాలు నమోదు చేసుకోవచ్చని ఆమె కోరారు. జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, నియోజకవర్గాల వారీగా ఈఆర్వో, ఏఈఆర్ఓస్, మాట్లాడారు. ఓటరు నమోదు కార్యక్రమం ఎలా జరుగుతుంది. ఇలా జరుగుతుంది అనే అంశంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటర్ నమోదు పై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... జిల్లాలో ఓటర్లలో చైతన్యం పెంచేందుకు క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రచారం నిర్వహిస్తూ గ్రామ పంచాయతీలలో సభలు, బూత్ లెవల్ అధికారులతో సమావేశాలు నిర్వహించామని, ఓటరు నమోదు



ప్రక్రియ మార్పులు చేర్పులు స్పెషల్ సమ్మరీ రివిజన్ తదితర కార్యక్రమాలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఈఆర్వో స్ రాధిక, మధుమోహన్, కృష్ణవేణి, జి. రామిరెడ్డి, ఏఈఆర్స్, ఎన్నికల పర్యవేక్షకులు (తాసిల్దార్ కేడర్) శ్రీనివాస్ జిల్లాలోని బిఎల్ఓస్ సూపర్ వైజర్స్, బిఎల్వోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ఎస్ఎఐ ఫుడ్ లైసెన్స్ జారీ మేళ

**జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** శనివారం 3.12.2022 నాడు స్థానిక వర్తక సంఘ భవనంలో ఉదయం 10 గంటల నుండి ఫుడ్ లైసెన్సు జారీ చేయుటకు ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారులు బాపూజీ మరియు అనూష ఒక సన్నాహక కార్యక్రమం వర్తక సంఘం లో ఈరోజు ఏర్పాటు చేసినారు. సంవత్సరమునకు వార్షిక టర్నోవర్ 12 లక్షల లోపట వ్యాపారము కలిగిన వ్యాపారస్తులు 100 రూపాయలు మరియు 12 లక్షలకు పైగా టర్నోవరు కలిగిన వ్యాపారస్తులు సంవత్సరంనకు 2000 రూపాయల రుసుము చెల్లించి ఇట్టి లైసెన్సును వెంటనే పొందవలెను అని తెలిపినారు. తిను బండారాలు క్రయ విక్రయాలు జరిపే వ్యాపార సంస్థ ప్రాంగణంలో కచ్చితంగా ఫుడ్ సేఫ్టీ లైసెన్సును ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం కలిగి ఉండాలనియు, లేనియెడల చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వర్తక సంఘంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు సంబంధిత వ్యాపారస్తులకు తగు సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గతంలో లైసెన్సు పొందుయుండి గడువు ముగిసిన వారు కూడా రెన్యువల్ చేసుకునే అవకాశము ఈ సదస్సులో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కోశాధికారి కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గుడికందుల మహేష్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఊటూరి నవీన్ కార్యదర్శి సామ సునీల్, కిరాణా సంఘ అధ్యక్షుడు శీల శ్రీనివాస్, కార్యదర్శి రేగొండ సతీష్, రిటైల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు హరి ప్రభాకర్, రైస్ మిల్లర్స్ పక్షాన నాయకులు అనంతుల సంపత్, పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జగిత్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం జగిత్యాల శాఖ పట్టణ అధ్యక్షులు కొండ్ర రవితేజ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్ మాట్లాడుతూ.... వేలాదిమంది యువకుల, విద్యార్థుల, ఉద్యోగుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణను నేడు కుటుంబ పాలనతో అవినీతిమయం చేసి తెలంగాణ ఉద్యమం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి ఆత్మలు గోషించేలా ఉద్యమంలో పని చేసినటువంటి అనేకమంది యువత ఆశయాలను ఆశలను అడియాశలు చేస్తూ నేడు మన ముఖ్యమంత్రి కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో మద్యం వ్యాపారానికి తాకట్టు పెట్టిందని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ప్రధాన పాత్రురాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేరు దేశవ్యాప్తంగా తెలంగాణ గౌరవాన్ని దిగజార్చిందని అన్నారు,. మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పార్టీలో ఎవరైనా అవినీతికి పాల్పడిన అక్రమలకు పాడిన వారిని పైన తప్పకుండా చర్యలు తీసుకుంటానని అనేకసార్లు చెప్పడం జరిగింది.అదేవిధంగా ఈ యొక్క లిక్కర్ కుంభకోణంలో ప్రధాన పాత్ర దా రులుగా ఉన్న కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ ని సస్పెండ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ ని డిమాండ్ చేశారు. లేని పక్షాన యొక్క తెలంగాణలో కుటుంబ పాలన అంతం చేయడానికి ఈ యొక్క రాష్ట్ర ప్రజలందరూ ఏకమై ఉద్యమించి ఈ అవినీతి అక్రమ కల్వకుంట్ల కుటుంబాన్ని రాష్ట్రం నుండి తరిమికొడతామని అహ్ రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు ఉమేష్, జిల్లా అధికార ప్రతినిధి కురు మ రమేష్, జిల్లా కోశాధికారి గుర్రం రంజిత్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కోండ్ర రవితేజ, సారంగాపూర్ మండల ప్రెసిడెంట్ దీటి వెంకటేష్, బీజేవైఎం పట్టణ కోశాధికారి సాయి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు పిస్క, నరేందర్, సంపంగి రమేష్ శివ, కార్తీక్,ధర్మారం ఉపసర్పంచ్ గోస్కుల గంగాధర్, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షునిగా రాంచంద్రయ్య

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలుగుదేశం పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని దాసన్న గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, నిడిగొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ బొక్క రామచంద్రయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఉపాధ్యక్షులుగా ఈర్య నాయక్, అద్దూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా, కొంగరి నరసింహారావు, కోశాధికారిగా ఎండి జాంగిర్, కార్యనిర్వహణ కార్యదర్శిగా బిర్రు యాదగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు బొక్కా రామచంద్రయ్య మాట్లాడుతూ.... మండలంలో టీడిపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల మల్లేష్ పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**చిల్పూర్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలంలోని రాజవారం గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న దుప్పట్లు పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యార్థులకు చేసిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %డ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి ఈ




సందర్భంగా మంట్లాడుతూ.... సిఎం కేసిఆర్ నాయకత్వంలో పాఠశాలలు అభివృద్ధి మరియు చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పుర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, చిల్పుర్ సర్పంచ్ రాజ్ కుమార్, చిన్నపెండ్యాల గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు, టిఆర్ఎస్ నాయకులు సమ్మయ్య, జగన్నాథం, రంగు రవి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో త్రికూటేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు
### సంక్రాంతి ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం

**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలం లోని ముత్తారం గ్రామంలో కాకతీయుల కాలం నాటి ప్రాచీన కట్టడం త్రికూటేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు ఆలయంపై భాగంలో రేకుల షెడ్డు వేయడానికి పనులు ప్రారంభించారు. మధ్య భాగంలో ఉన్న గుండ్రటి వెడల్పు అయిన శిలను గురువారం ఏనుగు ధర్మారెడ్డి, రాంరెడ్డి, మమిడాల చంద్రశేఖర్ నేతృత్వంలో అమర్చారు. దీనితో ఆలయ మధ్య భాగంలో రేకుల షెడ్డు నిర్మాణానికి మార్గం సుగమమయింది. దాతల సహకారంతో మహా సరస్వతి ఆలయ నిర్మాణాన్ని త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు.



## ఉచిత కంటి
# వైద్య శిభిరానికి విశేష స్పందన

**సికింద్రాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** చిలకలగూడ లోని దూద్ బావి కమ్యూనిటీ హాల్ లో గురువారం జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. శిభిరాన్ని సందర్శించిన 120



మంది పేద ప్రజలకు ఆనంద్ ఐ ఇనిస్టిట్యూట్ వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, మందులను అందచేశారు. అలాగే 32 మంది పేషంట్లకు ఉచిత కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వైద్యుల సూచనల మేరకు శ్రీవత్స నృసింహ పాలపర్తి మొరంపొడి ఫౌండేషన్ (ఎస్.ఎన్.ఎం.పీ.ఎఫ్) నిర్వాహకులు వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సందర్శించి, నిర్వాహకులు జనహిత సేవా ట్రస్ట్, ఆనంద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆర్గనైజర్స్, వాలంటీర్లను అభినందించారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే సంకల్పం అందరికి ఆదర్శమని అన్నారు.

## చీటూర్ కురుమ సంఘం
# అధ్యక్షుడుగా అయిల రమేష్

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం చీటూరు గ్రామ బీరప్ప కురుమ సంఘం నూతన అధ్యక్షుడిగా అయిల రమేష్(తండ్రి యాదయ్య) ఉపాధ్యక్షులుగా నకీర్త వీరస్వామి (తండ్రి మల్లయ్య),అయిల పర్శరాములుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా నోముల యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా కేమిడి రాజు, సహయ కార్యదర్శిగా నకీర్త వీరస్వామి (తండ్రి వీరయ్య), కోశాధికారిగా అయిల రమేష్, ముఖ్య సలహాదారుడిగా బందారు ప్రభాకర్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యునిగా కేమిడి నరసింహులు ను ఎన్నుకొన్నారు.



## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు షూస్‌లు
### అందించిన కార్మిక నాయకులు వనపర్తి రాజ్ కుమార్

**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ఇటీవల వివిధ దిన పత్రికలలో "విద్యార్థులను బూట్లు వేసుకోలేదని దండించిన ప్రిన్సిపల్" అనే



వార్తను చూసి చలించిన కొత్తపల్లి గ్రామానికి చెందిన జిల్లా కార్మిక నాయకుడు వనపర్తి రాజకుమార్ గురువారం ముల్కనూర్ ఆదర్శ పాఠశాలకు వెళ్లి 30 మంది విద్యార్థులకు షూస్ కొనిచ్చారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ%ా%. కేవలం షూ లేకపోవడంతో దండనకు గురైన పిల్లలు చూసి చలించి పోయానని అందుకే తన వంతుగా వారికి ఈ చిన్న సహాయాన్ని అందించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు మాదుగుల రాజకుమార్, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాచెర్ల మహేష్ చంద్ర
# జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మాచేర్ల ఏసోబు, లక్ష్మి దంపతుల కుమారుడు మాచేర్ల మహేష్ చంద్ర ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు. మహేష్ చంద్ర మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సహచరులు మిత్రులు అందరూ సేవా దృక్పథంతో మెలగాలని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులుకై కృషి చేయాలని నవ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ యొక్క సిద్ధాంతాలను పాటించాలని ఆయన అన్నారు. నా జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక యువకునికి నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బొడ్డు దయాకర్, సతీష్ మాదిగ, పొడిచెట్టి ప్రభుదాస్, లక్ష్మారెడ్డి పాస్టర్, అశోక్ పాల్, పాస్టర్ జాకోబ్ ఆరు మూల రాజు, మాతంగి పెద్ద మహిపాల్, మాతంగి రాజు, మాతంగి సునీల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారని కార్యనిర్వాహక కర్త మాతంగి చిన్న మహిపాల్ చెప్పారు.



# పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13 వర్ధంతి

**సికింద్రాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతి సందర్భంగా గురువారం గన్ పార్క్ లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆల్ ఇండియా ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ....పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ లాంటి ఎందరో వీరులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి, తమ ప్రాణాలను తృణపాయంగా త్యాగం చేశారని, కాని నేడు తెలంగాణ రాష్ట్రం కొందరికి మాత్రమే బంగారు మయంగా మారడం విచారకరమన్నారు. ఏ ఉద్దేశాలు, ఏ లక్ష్యం కోసం పోరాటం చేసి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్ర ఫలాలు ప్రజలకు అందడం లేదని వాపోయారు. కార్యక్రమంలో డాకి అశోక్, లక్ష్మణ్,నీరజ, తదితరులు పాల్గొన్నారు. జై కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్...అమర్ రహే కిష్టయ్య ..అంటూ నినాదాలు చేశారు.



### పోలీస్ కిష్టయ్యకు ఘనంగా

## నివాళులర్పించిన ముదిరాజ్ కులస్తులు

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణం వద్ద ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన



కార్యదర్శి ఉత్తపు సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల ముదిరాజ్ కులస్తులంతా కలిసి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, ముదిరాజ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముప్పిడి మల్లేష్, మండల యువజన విభాగం అధ్యక్షుడు దుస్సా పరశురాములు, సీనియర్ ముదిరాజ్ నాయకులు దుస్సాసీనియర్ ముదిరాజ్ నాయకులు మొగిలి ఆంజనేయులు, బోయిని కృష్ణబోయిని కృష్ణ, మడికంటి యాదగిరి, పిట్టల సిద్ధులు, దాసరి కమలాకర్, మొగిలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### పలు గ్రామాల్లో పర్యటించిన

## అదనపు కలెక్టర్ మకరంద్

**మల్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలంలోని వివిధ గ్రామాల్లో అదనపు కలెక్టర్ మకరంద్ గురువారం పర్యటించారు. నేషనల్ హైవే రోడ్డు పక్కన ఉన్న (మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్) వివిధ రకాల మొక్కలను నాటుటకు సంబంధించి మల్యాల మండల ఎంపీడీవో శైలజ రాణితో



చర్చించారు. హైవేకు ఇరు ప్రక్కల ఉన్న మొక్కల చుట్టూ గల పిచ్చి మొక్కలను తొలగించుటకు, నీరు నిలవడానికి మట్టి చదును చేయుట, అవసరం ఉన్నచోట ట్రీ గార్డ్స్ అమర్చుట లేదా సరి చేయాలని ఆయన సూచించారు. పెద్ద మొక్కలకు వాటర్ కలర్స్ వేయించాలని, వాటర్ ట్యాంక్ ద్వారా మొక్కలకు నీటిని అందించాలని కోరారు. రామన్నపేట, ముత్యంపేట ఇరు గ్రామాలలో హైవే రోడ్డుకు ఇరువైపులా పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను గమనించిన అదనపు కలెక్టర్ గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా చెత్త ఏరివేసి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వినోద్, డిఎఫ్ఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులకు రుణాల పంపిణీ

**ధర్మపురి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి అధ్వర్యంలో బావి మరియు పైప్ లైన్ త్రవ్వకం కోసం జిల్లా మార్కెటింగ్ సంస్థ అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి చైర్మన్ 560000/-



రూపాయల చెక్కులను రైతులకు పంపిణీ చేశారు మరియు వేసవి కాలం పంట కొరకు విత్తనపు వడ్లు ఎం.టి యు. 1010 మరియు 24423 వరి ధాన్యం బస్తాల ను రైతులకి పంపిణీ చేశారు. రైతులు తక్కువ వడ్డీ కి ఋణం పొంది తిరిగి సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు విత్తనం వడ్లు అందుబాటులో ఉన్నాయని, 25 కిలోల బస్తా 883 రూపాయలు చెల్లించి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సంఘ ఉపాధ్యక్షులు శేర్ల రాజేశం మరియు డైరెక్టర్ లు పెరుమండ్ల ఏళ్లగౌడు మరియు సీఈఓ అయ్యోరి రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

### పోలీస్ కిష్టయ్యకు ఘనంగా

## నివాళులర్పించిన ముదిరాజ్ కులస్తులు

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగా జనగామ చరస్తా వద్ద ముదిరాజ్ సీనియర్ నాయకులు పిట్టల కుమార్ నాయకత్వంలో మేపా ఆధ్వర్యంలోఘన నివాళి అర్పించారు. మండల ముదిరాజ్ కులస్తులంతా కలిసి



పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి గ మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య చేసిన సాహసం ముదిరాజ్ వ్యవస్థకు గర్వపడేలా చేసిందని తెలిపారు. సీనియర్ నాయకులు పిట్టల కుమార్ మాట్లాడుతూ రానున్న రోజులో పోలీస్ కిష్టయ్య వర్ధంతి ప్రభుత్వం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మేపా కన్వీనర్ ఇట్టబోయిన శ్రీనివాస్ కీర్తి వీరేందర్, మామిడి అంజయ్య, పిట్టల సురేష్, ముప్పిడి మల్లేష్,పిట్టల సత్యం, పెండెల శ్రీనివాస్ ఉమేష్, అజయ్, జనగామ కౌన్సిలర్ దయాకర్, మల్లేష్, నిల యాదగిరి, ఇతర గ్రామాల సర్పంచులు విద్యార్థులు యువత పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న కేజీబీవీ సమస్యల సాధన కై

## చలో డి.యస్ ఈ - టిపీటీయఫ్టీ, యస్ ఈ ముట్టడి

**జనగామ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న మూడవ దశ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా టి పి టి యఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య పిలుపునిచ్చారు. కేజీబీవీల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి నవంబర్ 15,16 తేదీల్లో మొదటి విడత మధ్యాహ్న బోజన విరామ సమయమంలో నిరసన,రెండవ దశ నవంబర్ 26 నాడు చలో కలెక్టరేట్ వద్ద నిరసన నిర్వహించాము. అయినను ప్రభుత్వం ఏ మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుందని, స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చమంటేనే పెడచెవిన పెట్టడం విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. మూడవ దశ కార్యక్రమం లో భాగంగా డిసెంబర్ 3 న హైదరాబాద్ లో డీయస్ ఈ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమం లో ఉపాధ్యాయినిలు, టిపిటిఫ్ కార్యకర్తలు ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. ప్రభుత్వం వెంటనే కేజీబీవీల సమస్యలతో పాటు ఉపాద్యాయుల పదోన్నతులు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు విధానం రద్దు చెయ్యాలని, టీచర్లను అందరినీ రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,గురుకుల విద్యా విధానంలో ఉన్న స్టాఫ్ ప్యాట్రాన్, క్యాడరైజేశన్,వేతన స్కేల్స్ వర్తింప చేయాలని, రాత్రి పూట విధులకు స్వస్తి చెప్పి, మ్యాట్రిన్ పోస్టులు మంజూరు చేయాలని,అందరూ ఉద్యోగుల మాదిరిగా వీరికి అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలని,హెల్త్ కార్డులు అందజేయాలని,



బియ్యం ఎం.ఎల్.ఎస్ పాయింట్ నుండి పాఠశాలకు ప్రభుత్వమే అందజేయాలని డిమాండ్ చేశారు.

## హైకోర్టు ఆధ్వర్యంలో త్వరలో టీజీజీడీఏ ఎన్నికలు

### రాష్ట్రం లోని 17 మెడికల్ కాలేజీ యూనిట్లకు కొత్త బాడీలు

### టీజీజీడీఏ నేతలను గెలిపించాలని గాంధీ యూనిట్ విజ్ఞప్తి

**సికింద్రాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ పక్షాన హైకోర్టు తీర్పు సానుకూలంగా రావడంతో సెంట్రల్ కమిటీతో పాటు 17 మెడికల్ కాలేజీల్లో టీజీజీడీఏ యూనిట్లకు త్వరలోనే కోర్టు కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతాయని గాంధీ ఆసుపత్రి ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ (టీజీజీడీఏ) ప్రెసిడెంట్ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ డా. భూపేందర్ రాథోడ్ పేర్కొన్నారు. గురువారం గాంధీ టీజీజీడీఏ యూనిట్ కార్యాలయంలో సాధారణ సమావేశం జరిగింది. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్ మంజూరీకి హెల్త్ మినిస్టర్, ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి మంజూరీకి కృషి చేసిన ప్రెసిడెంట్ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట్ డా.భన్సీలాల్, ట్రెజరర్ డా.రవి లను , హైకోర్టులో టీజీజీడీఏ కేసు గెలిచేందుకు కృషి చేసిన జనరల్ సెక్రటరీ డా.భూపేందర్ రాథోడ్ లను గాంధీ ఆసుపత్రి వైద్యులు ఘనంగా సన్మానించారు. టీజీజీడీఏ ఉనికి లేకుండా చేయాలనుకన్న వారి కుట్ర భగ్నం చేసిన టీజీజీడీఏ నిఖార్సైన నాయకులను వచ్చే ఎన్నికల్లో భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా



తీర్మాణం చేశారు. కార్యక్రమంలో డా. జానకి, డా. సుబోధ్, ప్రొ. దేవోజీ, డా. మురళీ, డా. సంజీవ్, డా. శ్వేత, డా. సుచేత, డా. గీత, లతో పాటు టీజీజీడీఏ సెంట్రల్ కమిటీ ప్రతినిధులు డా.పి.ప్రవీణ్, డా. రంగా, డా.శంకర్ సింగ్ లు పాల్గొన్నారు. పీఆర్సీ ఏరియర్స్ మంజూరీ చేసినందుకు హెల్త్ మినిస్టర్ టి.హరీష్ రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

### మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమ సంస్థ

## జాతీయ ఉపాధ్యక్షులుగా పురుషోత్తమ రావు పటేల్

**హైదరాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ప్రముఖ సంఘ సేవకులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రకాష్ చెన్నితల ఒక ప్రకటనలో తెలిపారు. పురుషోత్తమ రావు పటేల్ విద్యార్థి,యువజన ఉద్యమాలలో కీలక భూమిక పోషించారని, పలు సందర్భాలలో పేదల పక్షాన నిలిచి పోరాటాలు చేశారని, నిస్వార్థ సంఘ సేవకులుగా పేరొందారని ప్రకాష్ పేర్కొన్నారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలలో కీలకంగా పనిచేశారని, మహిళల ఆర్థిక స్వావలంభనకై కృషి చేస్తూ పొదుపు సంఘాలను స్థాపనకు పాటుపడ్డారని వివరించారు. మూల వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు,మానవ హక్కుల పరిరక్షణకు సర్దార్ చిత్తశుద్ధితో కృషి సల్పుతున్నారని చెన్నితల తన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పురుషోత్తమ రావు పటేల్ స్పందిస్తూ,తన సేవాభావం, అంకితభావం, చిత్తశుద్ధిని గుర్తించి



సంస్థ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించిన అధ్యక్షులు ప్రకాష్ చెన్నితల, ఇందుకు సహకరించిన సంస్థ రాష్ట్ర విభాగం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ పటేల్, కార్యవర్గానికి సర్ధార్ పురుషోత్తమ రావు హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరి రక్షణకు శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## కుల వృత్తుల మనుగడకు ప్రభుత్వం చేయూత

### సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

**ధర్మపురి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన కుల వృత్తులకు చేయూత అందించి, అవి మరుగున పడకుండా జాగ్రత్త వహిస్తూ, వృత్తి పని వారలను ప్రోత్సహించేందుకు కేసీఆర్ నేతృత్వం లోని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి సల్పుతున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం ధర్మపురి క్షేత్రంలో గోదావరి నదిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ 2 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో కుల వృత్తులు అంతరించకుండా కాపాడేందుకు సీఎం కేసీఆర్ సబ్సిడీ పై అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడీ పై అందజేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీలను ఏర్పాటు చేసి నూతన భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి ఎంపీపీ



ఎడ్ల చిట్టిబాబు, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, అధికారులు ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

**రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం బీహార్ రాష్ట్రం బెగుసారాయి పట్టణంలో దళిత సోషల్ ముక్తి మంచ్ డిఎస్ఎంఎం జాతీయ మూడవ మహాసభలు డిసెంబర్ 3,4,5, తేదీలలో ఈ మహాసభలకు ప్రతినిధులుగా కెవిపిఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత ఎన్నిక చేసినట్టుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్ బాబు ఒక ప్రకటన.**






### అవగాహన కలిగి ఉండటమే

## ఏయిడ్స్కు నివారణ మార్గం..

### గాంధీ ఆసుపత్రిలో ఏయిడ్స్ డే ర్యాలీ

**సికింద్రాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ఏయిడ్స్ డే సందర్భంగా గాంధీ ఆసుపత్రిలో మైక్రోబయాలజీ, ఐడీవీఎల్ డిపార్ట్మెంట్ ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.




ఈసందర్భంగా హెచ్.ఐ.వీపై అవగాహన కల్పించే నినాదాలను చేశారు. ఈసందర్భంగా డిప్యూటి సూపరింటెండెంట్ ప్రొ.నర్సింహారావు నేత, మైక్రోబయాలజీ హెచ్.ఓ.డీ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు లు మాట్లాడుతూ...ఏయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండటమే దానికి నివారణ మార్గమని అన్నారు. గతంలో కన్నా ప్రస్తుతం ఏయిడ్స్ కు చాలా మందులు అందుబాటులోకి వచ్చాయని, ఏయిడ్స్ వ్యాధి ఏ స్టేజీలో ఉన్నప్పటికీ అధైర్య పడవద్దని, నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్యులు ఇచ్చిన మందులను వాడాలని విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో ఆయా వైద్య విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు, విద్యార్థుల ర్యాలీ

**మహాదేవపూర్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఎంఎస్ఎస్ వాలింటర్ల అధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రభుత్వ జూనియర్ కళాశాలల అవరణ నుండి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ లో మానవహారంగా



ఏర్పడి ఎయిడ్స్ భూతం తరిమి కొట్టుదామని ప్రమాణం చేసి ఎయిడ్స్ బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు లైంగిక సంబంధాల ద్వారా మాత్రమే ఎయిడ్స్ వ్యాధి వచ్చేఅవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిపి బి. రాణి బాయి, జడ్పీటీసి గుడాల అరుణ, ఎంఈఓ దేవా నాయక్, జిల్లా గ్రథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, కళాశాల అధ్యాపకులు, యువకులు పాల్గొన్నారు.

## నవోదయ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఉత్సవాలు

**ధర్మపురి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** స్థానిక నవోదయ డిగ్రీ కళాశాలలో మొదటి విద్యా సం.లో జాయిన్ అయిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఫ్రెషర్స్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ శాక్రక్రమంలో పాల్గొన్న విధ్యార్థులచే ప్రదర్శించబడిన కృత్యాలు, సాంస్కృతిక




కార్రక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి అలుద్ధిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ కార్యదర్శి పైడి మారుతి మాట్లాడుతూ.... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని సీటు సాధించడానికి ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంగే అంజయ్య, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అశోక్, రాజుకుమార్, రమేష విజయ, గణేష్, లక్ష్మన్, ప్రభాకర్, అశోక్, కొమురయ్యా, శేఖర్ దేవెందర్, ఇకటిష్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రేడ్ -2 సూపర్వైజర్ పోస్ట్

## అర్హత సాధించిన అంగన్వాడీ టీచర్స్ కు సన్మానం

**గొల్లపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలములో ఇటీవల మహిళ శిశు సంక్షేమ శాఖలో విడులైన గ్రేడ్ -2 సూపర్వైజర్ పోస్ట్ అర్హత సాధించి



నియామకం అయిన గొల్లపల్లి మండలంకి సంబంధించిన అబ్బాపూర్ గ్రామానికి చెందిన సరస్వతి మరియు ఇబ్రహింనగర్ గ్రామానికి చెందిన సంతోషి నీ గొల్లపల్లి మండల అంగన్వాడీ టీచర్స్ మరియు సూపర్వైజర్ మమత సన్మానించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ మాట్లాడుతూ గ్రేడ్ -2 సూపర్వైజర్ గా నియామకం అయినందుకు వీరిద్దరినీ అభినందించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పరామర్శించి ఆర్థిక సహాయం

**గొల్లపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మండలం లోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో చనిపోయిన కుటుంబాలకు అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని కటారి చంద్రశేఖర్ రావు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఎక్స్ చైర్మన్ పలువురిని పరామర్శించి కొంత ఆర్థిక



సహాయం అందించారు. మండలంలోని దమ్మన్న పేట ఆత్మకూరు నైనాల రవి చింతకుంట లచయ్య ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మందులకు 2000 రూపాయల అందించారు. అలాగేఅత్తెన శివరాజం పరామర్శించారు. రాఘవ పట్నంలో ఇటీవల యాక్సిడెంట్స్ లో బుర్ర శ్రీనివాస్ గౌడ్ చనిపోవడంతో వారి అన్న బుర్ర తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ కలిసి పరామర్శించి యాక్సిడెంట్ గల కారణాలు తెలుసుకున్నారు. అదే గ్రామంలో శ్రిపతుల నారాయణ ఇంటికి వెళ్లి శ్రీపతుల గంగారాం ను పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పారు అలాగే వారి అమ్మ దేవమ్మ ప్రస్తుతం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ జరుగుతుంది కావున వారికి ధైర్యం చెప్పారు దేవుని దయవల్ల తను తొందరగా కోలుకోవాలని కోరుతు ఇట్టి కార్యక్రమంలో కిష్టం పేట రమేష్ రెడ్డి రాజు రాజేందర్ గొంద్రా తిరుపతి కిష్టన్న మాజీ ఎంపీటీసీ గంగన్న, బిసగోని సమ్మయ్య, వరద చంద్రయ్య, రాజం, మొండయ్య, సంకరి లింగయ్య, గ్రామ కుల పెద్దలు ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com